123418

ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones 74212, 74343

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 17 సంచిక 110 | విజయవాడ అక్టోబరు 21, 1976 గురువారం | 6 పేజీలు 30 పైసలు

శ్రీ మహావీర్ సేవింగు కార్పొరేషన్
రిజిష్టర్డు ఆఫీసు : మార్యాపేట (నల్గొండ జిలా)
హెడ్ ఆఫీసు MCH Building
కోఠి, హైదరాబాద్.
బ్రాంచీలు : గోపాలరెడ్డి రోడ్డు - విజయవాడ-2.
45 మాసముల ప్రణాళిక సభ్యులు 15,000 మాత్రమే రు. 15/-లుచెల్లించి సభ్యులుగా చేరండి. మిగతా 19 నెలలు నెల 1కి రు. 12/-లు మాత్రమే.
సభ్యులు పరిమితము త్వరగా నేడే మీ పేరు నమోదు చేసి సభ్యులుగా చేరండి. ప్రతి నెలలోను బహుమతులు పొందండి.
బ్యాంకు గ్యారంటీ గలదు

పుగాకు రైతులకు శుభవార్త
నమ్మకమైన, నాణ్యమైన, అన్నిరకముల లేత పుగాకు నారు సరసమైన ధరకు లభించును.
లభించుచోటు : బందరు రోడ్డు కొత్త చెక్‌పోస్టు దాటిన తరువాత (కామయ్యతోపు దగ్గర)
వివరములకు: వి. వి. ఎస్. ప్రసాదు, యనమలకుదురు, విజయవాడ-6.

"ఎల్లప్పుడు ఇతరుల తోడ్పాటుకోసం చూసే ఫ్యూడల్ ధోరణి విడనాడాలి": యువకులకు ప్రధాని శ్రీమతి గాంధి విజ్ఞప్తి

రాయబరేలి అక్టోబర్ 20— సొంత శక్తిపై ఆధారపడడానికిబదులు సహాయం కోసం ఎల్లప్పుడూ ఎవరో ఒకరివైపు ముఖ్యంగా ప్రభుత్వం వైపు చూసే "ఫ్యూడల్" ధోరణిని నేటి యువకులు విడనాడాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు విజ్ఞప్తిచేశారు.

అనవరతం అన్యుల తోడ్పాటు కోసం ఎదురుచూడడం బూజుపట్టిన ఫ్యూడలిజానికి, జానిన వ్యవస్థకు చిహ్నమని శ్రీమతి గాంధి అభివర్ణించారు.

ఇక్కడి ఫిరోజ్ గాంధి పేరిట కేటాయించబడిన పార్టి పెట్రోల్‌కెమికల్స్‌ప్లాంటు చేసిన తర్వాత జరిగిన సభలో ప్రసంగిస్తూ ప్రధాని ఇట్టి ఉద్బోధ చేశారు.

ఉద్యోగాలకోసం ఇతరుల సహాయం కోసం ఎదురుచూసే దోరణిని విరమించుకుని స్వయంసహాయం స్వావలంబన ప్రవృత్తిని పెంపొందించుకోవాలని శ్రీమతి గాంధి ఉద్బోధించారు.

చేయదలంచుకొంటే చెప్పరాని సులభమేనని, తమకు తెలుసునని అయితే, ఎవరో వినంతర క్రమద్వారానే శక్తిమంతులు కాగలరని యువకులు, ఇతరులు అనుకోకూడదని శ్రీమతి గాంధి హితవు చెప్పారు.

స్వాతంత్ర్య సిద్ధి తర్వాత దేశం సాధించిన మహత్తర పురోభివృద్ధి గురించి పేర్కొంటూ ఈ దేశంలోనే వున్ని చాలా మంది ఈ విషయం పూర్తిగా తెలియదని మనం దృఢమైన పునాదులు వేసుకున్నామని, భవిష్యత్తులో మనకు అపారమైన అవకాశాలు వుండగలవని శ్రీమతి గాంధి ఉద్ఘాటించారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలోను, రాష్ట్రాలలోను ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యల గురించి విశదీకరిస్తూ, వాటి పరిష్కారానికి ముందుగా పడుం కిట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

తెల్లదుస్తులు ధరించి పనిచేసే ఉద్యోగాలన్నా వ్యామోహం చూపే యువకుల దోరణులను విమర్శిస్తూ వేలాదిమంది స్వయంసాయ వజ్ఞభద్రులు తమ డిగ్రీలను పొందిన తర్వాత వజ్ఞణ ప్రాంతాలలో ఆఫీసు ఉద్యోగాల కోసం ప్రాకులాడడం

(మిగతా 4 వ పేజీలో)

భద్రాచలం మీదుగా నాగపూర్‌నుంచి రాజమండ్రికి రోడ్డు నిర్మాణం: కేంద్రానికి రాష్ట్రం ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 20— నెలూరు జిల్లాలోని తడవద్ద నుంచి శ్రీకాకుళం జిలాలోని ఇచ్ఛాపురం వరకు తూర్పు కోస్తా వెంబడి రోడ్డు నిర్మాణం, నాగపూరునుంచి భద్రాచలంమీదుగా రాజమండ్రివరకు రోడ్డు నిర్మాణం వంటి వివిధ ప్రతిపాదనలను గురించి రాష్ట్ర రోడ్డు, భవనాలశాఖ మంత్రి శ్రీ భవనోజు వెంకట్రావు కేంద్ర నౌకా రవాణా వ్యవహారాల మంత్రి శ్రీ జి. ఎస్ ఢిల్లానితో చర్చలు జరిపారు.

కోస్తా రోడ్డు నిర్మాణాన్ని వచ్చే ప్రణాళికా కాలంలో చేపట్టే అవకాశంవున్నదని, ప్రస్తుతం విడుల కొరత ఏర్పడిన తొలగిన తర్వాత ఈ పథకాలను చేపటవచ్చని శ్రీ ఢిల్లాని తనకు హామీ ఇచ్చారని శ్రీ వెంకట్రావు ఈ చర్చల అనంతరం విలేకరులకు తెలియచేశారు.

తడ-ఇచ్ఛాపురం కోస్తారోడ్డు నిర్మాణానికి 100 కోటు వ్యయం కాగలదని అంచనా వేయడం జరిగింది.

నాగపూరు-రాజమండ్రి రోడ్డునుజాతీయ రహదారిగా ఏర్పరిచి నిర్మాణాన్ని చేపట్టాలని తాను శ్రీ ఢిల్లానికి సూచించానని దీనికి సంబంధించిన పూర్తి ప్రతిపాదనలను త్వరలో కేంద్రానికి పంపడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ రోడ్డు బస్తరు గనుల ప్రాంతం అటవీప్రాంతం, గిరిజన ప్రాంతాల మీదుగా పోతుంది.

అంతేగాక మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలోని గిరిజనప్రాంతాలకు రవాణా కమ్యూనికేషన్ సౌకర్యాలు పెరుగుతాయి.

ఈ రోడ్డు నిర్మాణం జరిగితే మధ్య భారత ప్రాంతాలకు బస్తరు రోడ్డు ద్వారా కూడా రవాణా చేయడానికి అవకాశాలు కలుగుతాయి.

అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం మంత్రి శ్రీ వెంకట్రావు నవంబరులో రిక్షా వెళ్ళగలరని అప్పుడు రాష్ట్రంలో రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అనేక ప్రతిపాదనలు కేంద్రానికి సమర్పించగలరని తెలుస్తున్నది.

రాష్ట్రంలో కొత్త వంతెనల నిర్మాణానికి కేంద్రం నుంచి అవసరం సహాయం ఆవశ్యకతను కూడా శ్రీ వెంకట్రావు వివరించగలరని తెలుస్తున్నది

రాష్ట్రంలో జాతీయ రహదారి అభివృద్ధికి నాలుగు కోట్లు

రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నాలుగు కోట్ల కేటాయింపు చేసిన మంత్రి తెలియచేశారు

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్వహణకు కేంద్రం ఏటా 1.16 కోటి రూపాయలు ఇస్తున్నది.

లోకంతీరు

"టపాకాయలులేవు, గిపాకాయలులేవు. కావాలంటే, నాతో పాటు సిగరెట్టు కాల్చుకో!"

వరదల నుంచి అయిదుగురు కూలీల రక్షణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు అక్టోబరు 20— ఇక్కడికి 11 మైళ్ళ దూరంలోని చిల్లకూరువద్ద వంతెన నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నులైన అయిదుగురు కూలీలు గత ఆదివారంనాడు వరదలో చిక్కుకొనగా, గూడూరు అగ్నిమాపక దళం అధికారి శ్రీ బత్తుల వీరయ్య ఇతర సిబ్బంది ధైర్యసాహసాలతో వారిని కాపాడిన ఉదంతం నేడిక్కడ తెలియ వచ్చింది.

అయిదుగురు కూలీలు వరదలో చిక్కుకొన్నారన్న వార్త తెలియగానే శ్రీ బత్తుల వీరయ్య అగ్నిమాపక దళ సిబ్బంది కొంతమంది ఈతగాళ్ళతోడ్పాటుతో సాహసోపేతంగా ఆ వరదనిటలో ఈదుకుని వెళ్ళి ఆ కూలీలను కాపాడారు.

ఈ వార్త విని అక్కడకు గూడూరు సబ్ కలెక్టర్ శ్రీ కె. బంగారు, తహసీల్దార్ శ్రీ బి. పార్థసారథి, కోట బి.డి.ఓ శ్రీ సుబ్బన్న వెళ్ళారు.

దొంగమందుల ఉత్పత్తి ఫ్యాక్టరీ పట్టివేత

తుండీమరి అక్టోబరు 20—పంజాబ్‌లోని ఢిల్లీ ఇన్ స్పెక్టర్లు జరిపిన దాడులలో దొంగ మందులు ఉత్పత్తిచేసే ఫ్యాక్టరిని పట్టుకొన్నారు

పంజాబ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ బిల్వీర్ సింగ్ విన్న ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ ఆ విషయం వెలడించారు. ఆ పంచర్యాగా ఇంతవరకు పట్టుగురించి అరెస్టు చేసినట్టు ఆయన చెప్పారు

ధాన్యంనుంచి రాళ్ళు ఏరే యంత్రం

మైసూరు అక్టోబరు 20— ఆహార ధాన్యాల నుంచి రాళ్ళు వేరుచేసే కుట్టిం చేసే యంత్రాన్ని ఆహార సాంకేతిక పరిశోధన కేంద్ర సంస్థ రూపొందించింది

ఈ యంత్రం ఖరీదు 20 వేల రూపాయలు గంటకు టన్ను ధాన్యంలో రాళ్ళు ఏరివేయగలదని పరిశోధనాధికారి శ్రీ పి కె రామనాథన్ తెలిపారు



ముఖ్యమంత్రిచే గోదావరి ఆనకట్ట ప్రాంతం సందర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రాజమండ్రి అక్టోబరు 20 — ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు దవళేశ్వరం గండివద్ద కావర్‌డామ్ నిర్మాణ కార్యక్రమాలను తిలకించారు గోదావరి పశ్చిమ, గౌతమి పనులుగా చీలే ప్రాంతాన్ని కూడా ఆయన సందర్శించారు అక్కడి 400 అడుగుల మేరకు ఇనుప, రాళ్ళతో నిర్మాణం సాగుతున్నది.

పశ్చిమనదినుంచి గౌతమిద్వారా సముద్రంలోకి నీరు వృథాగా పోకుండా చేయడానికి సెంట్రల్ వెస్టర్న్ డెల్టాలకు రెండవ పంటకు మరింత నీరు సరఫరాచేయడానికి ఈ నిర్మాణాలు ఉద్దేశించారు

ముఖ్యమంత్రి వెంట సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు కూడా వున్నారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇంజనీరింగ్ శ్రీ కె. జనార్దనరావు చీఫ్ ఇంజనీర్ (జనరల్) శ్రీ కె. ఎ. మూర్తి దవళేశ్వరం పర్యటి ఎస్ ఇ శ్రీ ఎం. హనుమంతరెడ్డి ఇప్పటివరకు గండి పూడికకు కేటాయించిన కార్యలను ముఖ్యమంత్రికి వివరించారు దవళేశ్వరం నీరాగించద్వారా రోడ్డు సత్వర నిర్మాణానికి చేసిన సన్నాహాల గురించి కూడా వారు వివరించారు

కావర్‌డామ్ పనులను ఆరు నెలలో పూర్తికాగలదని తెలుపుతున్నది. గండిపూడిక పని 1977 జనవరి ఆఖరుకు పూర్తవుతుందని కూడా తెలుస్తున్నది

500 అడుగుల గండికిగాను ఇప్పటికి 300 అడుగుల మేరకు పూడిక పని పూర్తయింది.

దవళేశ్వరం బ్యారేజి, విజ్జేశ్వరం నీరాగాల వద్ద బరాజ్ నిర్మాణం 1977 మే ఆఖరు నాటికి పూర్తవుతుంది మద్రాసు నీరాగం పై బరాజ్ నిర్మాణాన్ని వచ్చే సంవత్సరం చేపడతారు.

దవళేశ్వరం ఆనకట్ట నాలుగు నీరాగాలలో మద్రాసు నీరాగం చిన్నది.

ఆసుపత్రి సందర్శన

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు శ్రీ ఎస్ బి.పి ఐ సి సత్యనారాయణరావు శ్రీ టి బుల్లయ్య శ్రీ పిల్లా అప్పారావు లతోపాటు నేడు ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. భగీరథరావు ముఖ్యమంత్రి సభ్యులకు స్వాగతం చెప్పి ఆసుపత్రి చూపించారు.

ఆసుపత్రిలో పడకల సంఖ్యను 150 నుంచి 200కు పెంచాలని ఆ విజ్ఞప్తిలో కోరడం జరిగింది

ఏడాదికి రెండువేల లక్షల రూపాయలు నిర్వహణ ఖర్చులకుగాను లక్ష రూపాయలు విడుదల ఇవ్వకు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఆసుపత్రి ప్రవేశద్వారం నిర్మాణానికి 78 వేలు మంజూరు చేయాలని 40 పడకలతో టి బి. వార్డు ఏర్పాటుచేయాలని కూడా అభ్యర్థించారు.

నెల్లూరుజిల్లాలో వరదకుగురైన ప్రాంతాలకు సహాయకచర్యలు

—జిల్లా కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు అక్టోబరు 20— నెలూరు జిల్లాలో 48 గంటలలో 66 సెంటీమీటర్ల వర్షం పడిందని ఇంతవర్షం మున్నెన్నడు పడలేదని జిల్లా కలెక్టర్ శ్రీ పి. అర్జున రావు పత్రికలవారితో చెప్పారు

ఈ వర్షం పరిశీలించగా సూళ్ళూరుపేట, గూడూరు వెంకటగిరితాలూకాలలో చెరువులకు గండ్లు పడినట్టు ఆయన తెలియజేశారు.

పెన్నార్ డెల్టాలో పెక్కు చెరువులు కాల్వలకు గండ్లు పడిన పరిస్థితి గా, కొవ్వూరు తాలూకాలో పెక్కు గ్రామాలు జలమయమైనాయని. ఇవి కూలిపోవడం వల్ల దాదాపు 500 కుటుంబాల వారు నిరాశ్రయులైనారని కలెక్టర్ తెలియజేశారు. నిర్వాసితులకు జూనియర్ టెక్నికల్ స్కూల్ ఐ టి ఐ లలో పునరావాసం కల్పించామని. వారికి ఆహార పదార్థాలు సరఫరాకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నవని ఆయన వివరించారు.

వరద బాధితుల సహాయక కార్యక్రమాల గురించి శ్రీ అర్జునరావు వివరిస్తూ ఇందుకు కావలసిన నిధులను సమకూర్చివట్టు చెప్పారు అన్ని ప్రభుత్వ శాఖలకుచెందిన ఉద్యోగులలో కొన్ని అధికార బృందాలను వరదలవల్ల బాగా దెబ్బతిన్న సూళ్ళూరుపేట గూడూరు వెంకటగిరి తాలూకాలకు పంపివట్టు ఆయన వెల్లడించారు ఉదరకోశ వ్యాధికి సంబంధించిన వ్యాధులు రాకుండా నివారించడానికి ఇంజక్షనులు వేసే బృందాలను పంపినట్టుకూడా ఆయన చెప్పారు

గూడూరు నెలూరుల మధ్య రోడ్డుకు గండ్లు పడ్డాయని గూడూరు—సూళ్ళూరుపేటల మధ్య వరదలవల్ల రైలు మార్గం దెబ్బతిన్నదని ఆయన అన్నారు. వస్తువులు ఏవి తరలకుండా గండ్లు పడి వలితంగా వాకాడు, కోట గ్రామాలు చుట్టూ వరదనీరుకలదని. కాళంగి నదికి వరదలవల్ల సూళ్ళూరుపేట జలమయమైనదని జిల్లా కలెక్టర్ చెప్పారు.

తెయిరీశాంపు సమీపంలో వరదనీరు రోడ్డుపైన, రైలుపట్టాలపైన ప్రవహించడం

(మిగతా 4 వ పేజీలో)

వాతావరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 20—బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తూర్పు కోస్తాను దాటకుండానే ఈశాన్య దిశగా ముందుకు పోయినట్టు వాతావరణ శాఖ ప్రకటనద్వారా తెలుస్తున్నది.

నిన్న రాయలసీమలో చెదురుమదురుగాను కోస్తా ఆంధ్ర ప్రాంతంలో అక్కడక్కడ వర్షాలు పడాయి.

వచ్చే 48 గంటలలో రాయలసీమలో అక్కడక్కడ వర్షాలుపడే సూచనలున్నాయి. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో వాతావరణం పొడిగా వుంటుంది.

నిన్న కాకినాడలో మూడు సెంటీమీటర్లు కడపలో ఒక సెంటీమీటరు వర్షం పడింది.

శ్రీ నాంగ్యాల్ అస్వస్థతలో మార్పులేని స్థితి

కలకత్తా అక్టోబరు 20— సిక్కిం మాజీ చోగ్యాల్ పాల్డెన్ తాండమ్ నాంగ్యాల్ ఆరోగ్య పరిస్థితిలో నేటి ఉదయం వరకు ఎట్టి మార్పురాలేదు

కాకినాడలో క్రికెట్ పోటీలు

కాకినాడ అక్టోబరు 20— స్థానిక పి ఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో 22 సంవత్సరాలలోపు యువకులకు తూర్పు గోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యాన "సి కె నాయుడు ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటు" 23 24వ తేదీలలో అంతర్ జిల్లాల పోటీలు జరుగుతాయని జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ దామిశెట్టి ప్రభాకరరావు తెలియచేశారు

సంక్రాంతి తుదిగడువు 21వ తేదీ.

విశ్వనాథ సత్యనారాయణ స్మారకసభ
నేటి సాయంత్రం 6.00 గంటలకు
గుంటూరు—ఏకా దండయ్య పంతులు హాలులో
కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ
సంస్మరణ సభ జరుగును
అధ్యక్షులు : ప్రొ: వి. బాలయ్య.
(వైస్-ఛాన్సలర్ నాగార్జున యూనివర్సిటీ)
ప్రజలెల్లరు పాల్గొన ప్రార్థన
కన్వీనర్స్:
ఐ. వసంతకుమార్, గోగినేని కనకయ్య, సి. వి. ఎన్. ధన్, వెలివోలు బసవ పున్నయ్య వి. శ్రీమన్నారాయణ. డాక్టరు కులపతి ప్రభృతులు.
ఐ చలపతిరావు సౌజన్యంతో



శ్రీ మాదల బుల్లెయ్యగారు

(శ్రీ లక్ష్మి టుబాకో కంపెనీ భాగస్తులు)

బొంబాయి విమాన ప్రమాదంలో ది. 11-10-76 సోమవారం రాత్రి స్వర్గస్థులైరి.
పెద్దకర్మ ది. 25-10-76 న గడ్డమవాగు గ్రామములో స్వగృహమందు జరుగును.

సోదరులు:
మాదల వెంకటేశ్వరరావు
,, గోపాలరావు
,, అప్పారావు
భార్య: ,, శీతారామమ్మ
కుమార్లు: ,, భాస్కరరావు
,, రాంబాబు
,, వెంకటేశ్వరరావు
,, సత్యనారాయణ
కుమార్తె: ,, రూపవతి

తల్లి: మాదల వెంకట జలమ్మ
తోబుట్టువులు:
పారా సుందరమ్మ
జమ్ముల రమణమ్మ
ఆలపాటి బూదెమ్మ
బావలు: పారా రంగయ్య
ఆలపాటి పుల్లారావు
సోదరుల కుమారులు:
మాదల నారాయణరావు
,, వరప్రసాదరావు

ఆంధ్రజ్యోతి
దీపావళి ప్రత్యేకానుబంధం
"ఆంధ్రజ్యోతి" దీపావళి పర్వదిన సందర్భంగా 22-10-76 తేదీన ప్రత్యేకానుబంధంతోసహా ఎక్కువ పేజీలతో వెలువడుతుంది.
వెల: 45 పైసలు

THE ANDHRA BANK LTD
అధిక సేవకు, అత్యుత్తమ సేవకు
ఆంధ్రా బ్యాంక్
తమ 461వ బ్రాంచిని తూర్పు గోదావరి జిల్లా అన్నవరం లో
21-10-76 న
ప్రారంభిస్తున్నదని తెలుపడానికి సంతోషిస్తున్నాము.
ప్రారంభకులు : శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు గారు
(దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు)
★ ★ ★ ★
త్వరలో ఈ క్రింది బ్రాంచీలను కూడ ప్రారంభిస్తున్నాం.
25-10-76 న
462 వ బ్రాంచిని ఆదిలాబాద్ జిలా కళ్యాణిఖని లో
శ్రీ యం. వాసుదేవన్
(అడిషనల్ జనరల్ మేనేజరు, సింగరేణి కాలరీస్) గారు ప్రారంభిస్తారు
29-10-76 న
463 వ బ్రాంచిని ఖమ్మం జిల్లా పాల్వంచ లో
464 వ బ్రాంచిని ఖమ్మం జిల్లా ఎల్లందు లో
465 వ బ్రాంచిని మెదక్ జిలా పటన్‌చెరువు లో
శ్రీ పి. రామచంద్రారెడ్డి యం. యల్. ఏ.
(ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి శాఖ అధ్యక్షులు)
పటన్‌చెరువు బ్రాంచిని ప్రారంభిస్తారు.
మీ అమూల్యమైన ఆదరణను కోరుతూ!
దీపావళి శుభాకాంక్షలతో!
ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్
కేంద్ర కార్యాలయం సుల్తాన్‌బజార్
హైదరాబాద్ — 500 001.
యస్. నాగరాజన్, జనరల్ మేనేజర్.
ఓ. స్వామినాథరెడ్డి, చైర్మన్

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మహారాష్ట్ర - కర్ణాటక

మన దేశంలో రెండు రాష్ట్రాల మధ్య ఒక చిన్న వివాదం దాదాపు ఇరవై ఏళ్ళుగా అపరిష్కృతంగా మిగిలిపోయిందంటే ఆశ్చర్యం కలుగుతుంది. విచారం కలుగుతుంది.

అది మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య నరిహద్దు వివాదం. ఇంచుమించుగా 1956 లో భాషా ప్రయుక్త రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ నాటినుంచి ఈ వివాదం కొనసాగుతున్నది.

ఆనాటి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ ఫలితంగా కర్ణాటక, మహారాష్ట్రాల మధ్య సరిహద్దు ప్రాంతాలలోని కొన్ని గ్రామాలు, ఒక పట్టణం వివాదగ్రస్తమైనాయి. అవి తమకు రావలెనంటే తమకు రావలెనని తగవులాటలు ప్రారంభమైనాయి. ముఖ్యంగా కర్ణాటకలో కలిసిన బెల్గాంపట్టణం మరింతగా వివాదగ్రస్తమైంది.

ఈ వివాద పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ఇన్నేళ్లుగా శత విధాలుగా ప్రయత్నించింది. ముఖ్యంగా పేర్కొనదగింది మహాజన్ కమిషన్ నియామకం. కాని, ఇదికూడా వివాదాన్ని పరిష్కరించ లేకపోయింది. కేంద్రం ఆధ్వర్యాన ఉభయ రాష్ట్ర ముఖ్యమంత్రుల మధ్య ముఖాముఖి జరిగిన చర్చలు కూడా వివాదాన్ని పరిష్కరించలేకపోయాయి కాగా, కొన్ని సందర్భాలలో రెండు రాష్ట్రాల ప్రజల మధ్య ఆవేశ కావేషాలు తీవ్ర స్థాయికి వెళ్లడం కూడా జరిగింది.

భాషా ప్రయుక్తంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగిన తర్వాత, ఒక భాషవారు అధికంగా వుండే గ్రామాలు రెండవ భాషా రాష్ట్రంలోను, రెండవ భాషకు చెందినవారు అధికంగా వున్న గ్రామాలు మొదటి రాష్ట్రంలోను చేరడం అనివార్యంగా జరుగుతుంది. దీన్ని పురస్కరించుకుని అవి తమ ప్రాంతాలు ఏళ్ళో పరదేశంలో చేరిపోతున్నవన్నంతగా ఆవేశపడడం, కలహించడం ఎంతైనా శోచనీయం.

నిజానికి, ఇంతకంటె జటిలమైన నదీజలాల వివాదాలే ఇటీవల సులభంగా, సామరస్య పూర్వకంగా పరిష్కారమైపోయిన సంగతి గమనించదగింది. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాల మధ్య కొంతకాలంపాటు తీవ్ర వివాదానికి కారణమైన కృష్ణా గోదావరి జలాల సమస్య ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల రాజనీతిజ్ఞత ఫలితంగా ఇటీవల పరిష్కారమైంది. నదీజలాల వివాదాలవల్ల తమకు, జాతికి కలుగుతున్న అనర్థాలను వారు గుర్తించడంవల్లనే వాటిని ఇచ్చిపుచ్చుకునే రాజీ పైఖరితో పరిష్కరించుకొనడం జరిగింది.

సరిహద్దు ప్రాంతాల సమస్య ఇంతకంటె జటిలమైంది ఏవో కొన్ని గ్రామాలు ఏ రాష్ట్రంలో వున్నవన్నది నదీజలాల సంపదకంటె ముఖ్యమైందికాదు. అయినప్పటికి ఈ సమస్య కొరుకుడు పడకుండా కొనసాగడం శోచనీయం.

మొన్న కేంద్రం హోం మంత్రి తమ శాఖకు చెందిన సంప్రతింపుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఉభయ రాష్ట్రాలకు సాధ్యమైనంత తక్కువ అభ్యంతరకరం కాగల పరిష్కారాన్ని కనుగొనడానికి కేంద్రం ఆత్రుతతోవున్నదని చెప్పారు. ఇది హర్షించ గిన ప్రకటన. కేంద్రం మరొక సారి ఇట్టి ప్రయత్నంచేయడానికి ఇది సరైన తరుణం కూడా.

ఆత్యయిక పరిస్థితి ప్రకటన తర్వాత వివిధ రాష్ట్ర ప్రభుత్వాల దృక్పథాలలో మార్పులు వచ్చాయి ఈ మార్పులను పురస్కరించుకుని ఈ సమయంలోనైనా దీర్ఘకాలంగా కొనసాగుతున్న కొన్ని సమస్యలను పరిష్కరించు కొనకపోతే అవి మరెప్పుడు పరిష్కారమౌతాయి? సరిహద్దు సమస్య పరిష్కారానికి కేంద్రం మరొకసారి ప్రయత్నించడం అవసరం.

నిత్యసత్యాలు

చేయడానికి పని ఏమీ లేకపోవడం కంటె దుర్భర కష్టం మరొకటి లేదు.

—నికోలా సిబోయిలో

అంగారకునిపై జీవరాశి సూచనలు మృగ్యం

వవదేవా అక్టోబరు 20— అంగారక గ్రహంపై ఒక శిలక్రింద నుంచి సేకరించిన మృత్తికపై "వైకింగ్-2" లో ఉన్న ఏవ పరిశోధనలో, జీవపదార్థ సంబంధమైన కణాలేవి కనిపించక పోవడంతో ఆ గ్రహోపరితలంపై జీవకోటికై జరుగుతున్న అన్వేషణ ఫలించగలదనే ఆశ నిన్న మరికొంత సన్నగిల్లింది.

అంగారక గ్రహోపరితలంపై గల ఒక శిల అడుగు మేరచి సేకరించిన మృత్తికను వేడిచేసి స్పెక్ట్రోమీటర్‌తో పరీక్షించగా జీవన పదార్థానికి సంబంధించిన దాఖలాలేమీ కానరాలేదని, డాక్టర్ కాస్టిమాన్ వివరించారు.

లోగడ జరిపిన పరీక్షలలో జీవ పదార్థకణాలు కనిపించలేదు. సూర్యగోళపు ఆల్ట్రావయొలెట్ కార్మికశక్తి వాటిని నిర్మూలించి వుండొచ్చని భావించడం జరిగింది. అందువేత ఈ కార్మికశక్తి సోకని శిల అడోభాగం మంచి సేకరించిన మృత్తికలో ఆ కణాలు కనిపించగలవని ఆశించడం జరిగింది. అయినా శిల అడుగు భాగన మంచి సేకరించిన మృత్తికలో పరీక్షలను కొనసాగించాలని శాస్త్రవేత్తలు సంకల్పించారు.

23 న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశం

న్యూఢిల్లీ అక్టోబర్ 20— కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశం అక్టోబర్ 23వ తేదీన ఇక్కడ జరగనున్నదని, దాంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తారని విశ్వసనీయవర్గాలు తెలియజేశాయి.

అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం సమావేశంకూడా జరగగలదని ఆ వర్గాలు వెల్లడించాయి.

భారతదేశాన్ని విమర్శించే దేశాలకు ఒక సవాల్

[మారిషస్‌లో గత నెల జరిగిన కామన్‌వెల్త్ పార్లమెంటరీ మహాసభలో భారతీయ ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ కొత్త రఘురామయ్య చేసిన రెండవ ప్రసంగాన్ని వ్యాస రూపంలో పచురిస్తున్నాం.]

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనేది మాధ్యమిక అతిముఖ్యమైన వ్యవస్థ కాదని స్వాతంత్ర్య గుర్తింపు పొందుకు నాకు సంతోషంగా వుంది

ప్రజాస్వామ్యం పైపూత ఇరోగమించే ముందు బ్రిటన్‌లో ఒకటవ చార్లెస్‌పు ఆక్కడి ప్రజలు ఉరితీసిన వివయాన్ని మనం విస్మరించరాదు. అలాగే ఇతర దేశాలకు కూడా వాటి సమస్యలు వాటికి వున్నాయి

దిగువసభలో మెజారిటీ వున్నప్పటికీ, తమ దేశంలో ప్రధానిని బర్తరఫ్ చేసిన ఉదంతానికి ఆస్ట్రేలియా ప్రతినిధి సంతోషపడినా లేదా అనే విషయం నేనెమీ వ్యాఖ్యానించను. ఈ వివయాన్ని నేనెందుకు ప్రస్తావించాలంటే ప్రతి సమస్య ఒకే విధంగా వుండకపోవడం లేదని చెప్పడానికి.

తాము అణ్వస్త్రాలను తయారు చేయడం లేదని మొన్న కెనెడియన్ ప్రతినిధి అన్నారు. తాము ఏమగు ప్రళయానే నిద్రిస్తున్నామని ఆయన అన్నారు. నిజమే. ఎనగు ప్రళయాన నిద్రించడం అంత ప్రమాదకర మేమీ కాదు కాని, ప్రళయరాక్షసి ప్రళయాన నిద్రించడం మరింత ప్రమాదకరం కాదా? అంటే ఇండియా అణ్వస్త్రాలను నిర్మిస్తుందని దీని అర్థంకాదు ప్రతి వివయాన్ని మన ప్రమాణాలతోనే కొలవడం సాధ్యంకాదని చెప్పడానికే ఇలా అంటున్నాను.

ఇండియాలో ఏదో జరుగుతున్నదని ప్రధాన పత్రికలు వచ్చిన వదంతులకు సమాధానం చెబుతాను.

మీరు ఇండియా పరిస్థితిని విస్పష్టికరంగా పరిశీలిస్తే, ఏ పరిస్థితులలో మేము ఆక్కడ కొన్ని చర్యలను తీసుకోవలసి వచ్చిందో మీరు గమనిస్తే ఆ చర్యలు తీసుకోవడంకంటె మాకు గత్యంతరం లేకపోయిందని మీకు అర్థం కాగలదు. మీరే ఆ స్థితిలోవుంటే మీరుకూడా సరిగా అలాంటి చర్యలనే తీసుకొని వుంటారు. ప్రజాస్వామ్యం విలువ స్థితి మీరు పిద్దమైతే తన్న అంతకంటె గత్యంతరం లేదు.

ప్రజాస్వామ్యమంటే అధిక సంఖ్యాకుల అభిప్రాయానికి గౌరవం. ఆ గౌరవం లేకపోయి పన్నుకు ఎన్నికలలో ఓడిపోయినవారు మెజారిటిని సంపాదించి తిరిగివచ్చిన వారు మెజారిటీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయకూడదన్నట్లైనప్పుడు, పార్లమెంటులో నేరాన ఐయకూడా దాన్ని దగ్ధం చేయాలని ప్రయత్నించినప్పుడు ముఖ్యంగా వార్తమెంటులో అధ్యక్షుని కూడా లాతరుచేయకుండా దాని కార్యకలాపాలు సాగకుండాచేయడానికి ప్రయత్నించినప్పుడు, ప్రజా ప్రతినిధులను వీధులలో అల్లరి చేస్తున్నప్పుడు అవమాన పరుస్తున్నప్పుడు, వారిలో కొందరిని గాడిదలపై ఎక్కించి ఏరాత వస్తున్నప్పుడు, ఇలవంతంగా వారిచేత రాజీనామా లిప్పిస్తున్నప్పుడు ఉపాధ్యాయులను విద్యార్థులను ఫ్యాక్టరీ కార్మికులను పైకి మూసికొనమని, దాన్ధర్నాను, ఇంజనీర్లను సమ్మెలకు వారు ప్రేరేపిస్తున్నప్పుడు చివరికి సైన్యాన్ని కూడా తిరుగుబాటుకు ప్రేరేపిస్తున్నప్పుడు ఏ పనిని సాగనుండా చేస్తున్నప్పుడు తన్నూలంగా పెరిగిన దరలను పురస్కరించుకుని ప్రదుత్వంపైనే

శ్రీ కొత్త రఘురామయ్య
(కేంద్ర వ్యవహారాల శాఖ మంత్రి)

తరుగుబాటును ప్రేరేపిస్తున్నప్పుడు ఏప్రజాస్వామ్య ప్రదుత్వమైనా ఎమిటియాలో పనుచేసి చెప్పగలరా?

కొందరు వ్యక్తులను అరెస్టుచేయడంవల్ల ప్రమాదం వివారించడం భావ్యమైనప్పుడు అలా చేయడం మంచిదా? లేకపోతే వారిని అలా వదిలివేసి వూరుకోవాలా? కొన్ని దేశాలలో రాత్రికి రాత్రే ప్రజాస్వామ్యం హతమై, సైనిక పరిపాలన వస్తున్నది. మరి ఈ పరిణామాలను చూస్తూ వూరుకోమంటారా?

కొన్ని దేశాలలో జరుగుతున్న పరిణామాలను గురించి ఒక్కమాట కూడా ఎవ్వరూ మాట్లాడలేదు. రాత్రికి రాత్రి కొందరు సైనికాధికారులో దుండగులో ప్రదుత్వాధినేతను హత్య చేసి, పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రదుత్వాన్ని స్థాపించడం కొన్ని దేశాలలో జరుగుతున్నదనీ దీని గురించి ఎవ్వరూ ఏమీ మాట్లాడరు

కాని భారతదేశంలో మేమేమి చేశాము? కొంతమందిని అరెస్టు చేశాము. ఇతర దేశాలలో ఇలాంటివి ఎన్నడూ జరగనేలేదా? ఇక్కడ హోరెత్తి వున్న ఏ దేశంలోను ఇది వరకు ఎన్నడూ ఇలాంటివి జరగలేదా? ఆత్యయిక స్థితిలో ఆయా దేశాలలోని మైనారిటీ వార్తల నాయకులను అరెస్టు చేయలేదా? ఆ పని చేయలేదని ఎవరైనా గుండెలపై చేతులు వేసుకుని చెప్పగలరా?

ప్రతి దేశం తనకు అనుకూలమైన ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకుంటుంది. సత్రమంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులందర్ని ప్రతిపక్షనాయకులకు గొర్రెవలెలోలోతే, ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడాలో ప్రదుత్వమే నిర్ణయించుకుంటుంది. ప్రజాస్వామ్యాన్ని మేము కాపాడుకొనే విధానం మీదృష్టికి విభిన్నంగా వుండవచ్చు. మా సంప్రదాయాలు మా చరిత్ర మా సంస్కృతి మీ వాటికి భిన్నంగా వుండవచ్చు అంతమాత్రాన మమ్మల్ని నిందించే హక్కు మీకు లేదు.

మా దేశంలో 60కోట్ల మంది ప్రజలున్నారు. అంత పెద్ద దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడం సులభం కాదు. కేవలం ప్రదేశాన్ని, పరిస్థితులను పమ్మకుండా భారతదేశంపట్ల, వాస్తవిక పరిస్థితిని గమనించండి.

మా దేశప్రజల శ్రేయోభివృద్ధికి ఇటీవల ఎన్నో చర్యలు తీసుకున్నాము. పేద దేశంలో ప్రజలకివు నిండమే ఒక సమస్య అన్న నంగతిని మీరు మరువరాదు ప్రజలు పస్తువుండకుండా చేయడమే చాలా కష్టం. ప్రజల సంక్షేమంకోసం కొద్దిమందిని అరెస్టు చేసినంత మాత్రాన పచ్చిన ప్రమాదంలేదు కొద్దిమందిని అరెస్టుచేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యమా? దేశం ఎలాపోయినా పరేపి వూరుకోవడం ఉచితమా?

అందువల్ల మమ్మల్ని విమర్శించే వారిని ఒకే ప్రశ్న అడుగుతున్నాను— దయచేసి ప్రజాస్వామ్యమంటే ఏమిటో వివరించండి. మీరు విమర్శిస్తున్న పనినే మీరు కాని మీ తాతలుకాని చేయలేదంటారా? ఒక దేశంలోని స్థానికులందరిని చంపి మీరే పాలించడం ప్రజాస్వామ్యమా? ప్రజాస్వామ్యాన్ని గురించి మాటాడేవారు తాము నిజంగా ప్రజాస్వామ్య వాదులనని నమ్ముతున్నారా? ప్రజాస్వామ్యం జాతి వర్ణ వివక్షకు అతీతమైనది. మీరు దీన్ని పాటిస్తున్నారా? మీ దేశ పరంగా ఏ విధానాలలో దాన్ని మీరు పాటిస్తున్నారా? మీ దేశ పాలనావిధానంలో దాన్ని మీరు పాటిస్తున్నారా? ఇతర దేశాలతో మీ సంబంధాలలో దీన్ని పాటించారా?

అందువల్ల మా పట్ల సానుభూతిలో మా సమస్యలను పరిశీలించాలని కోరుతున్నాను.

హిందూమహాసముద్రం సమస్యపై సోవియెట్ "నిర్మాణాత్మకవైఖరి"

—విదేశాంగ మంత్రి శ్రీ చవాన్ ప్రశంస

న్యూఢిల్లీ, అక్టోబరు 20— హిందూ మహాసముద్రంలో తమకు సైనిక స్థావరాలు లేవని ఐక్యరాజ్యసమితిలో సోవియట్ యూనియన్ చేసిన ప్రకటన నిర్మాణాత్మకమైనదిగా భారతదేశం హర్షిస్తున్నట్లు వ్యక్తం చేసింది.

విదేశాంగశాఖ పార్లమెంటరీ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, అలీన రాజ్యాల శిఖరాగ్రసభ మాదించినట్టుగా హిందు మహాసముద్రం సమస్యపై మహాసభ ఏర్పాటుకై సంప్రతింపులకు తాము విద్దమేనని కూడా సోవియెట్ యూనియన్ వ్యక్తం చేసినదని శ్రీ చవాన్ విస్మ తెలియజేశారు.

ఈ అభిప్రాయాలను సోవియెట్ యూనియన్ ఇండియాకు ఇదివరకే తెలిపిందని. ఇప్పుడు ఐక్యరాజ్య సమితి వేదిక నుంచి ప్రకటన చేసిందని శ్రీ చవాన్ అన్నారు.

నిరాయుధీకరణ బలప్రయోగానికి వ్యతిరేకం వంటి మౌలిక సమస్యలపై రాజనీతిజ్ఞతాయుతమైన వైఖరిని సోవియెట్ యూనియన్ అవలంబించిందని ఆయన అన్నారు.

పరిక్కా సమస్య గురించి బంగ్లాదేశ్ ఐక్యరాజ్యసమితిలో ప్రచారం సాగిస్తున్నదని, బ్రిటన్, అమెరికాలతోసహా పశ్చిమ దేశాలు ఈ సమస్య రెండుదేశాల మధ్యనుంచి పరిష్కరించుకోవలసిందనే మౌలిక సత్యాన్ని గుర్తించాయని శ్రీ చవాన్ అన్నారు

సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొని, గత ఆదివారంనాడు శ్రీ చవాన్ ఇక్కడికి తిరిగివచ్చారు.

పరిక్కా సమస్యపై బంగాదేశ్ పైఖరి పట్ల పలువురు సభ్యులు తమ ఆందోళన వ్యక్తం చేశారు

ఈ సమస్యపై రెండు దేశాల మధ్య ఇంతవరకు జరిగిన చర్చలగురించి శ్రీ చవాన్ వార్తాపరులకు వివరించారు.

దీపావళికి అధికంగా చక్కెర లభించే వీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 20— దీపావళి సందర్భంగా ఏహేతుకమైన ధరకు అధికంగా చక్కెర లభించడానికి వీలుగా అక్టోబరు నెలకు నిర్ణయించిన లెవీ పరిమితిని పెంచే ప్రదుత్వం నుంచి సోమవారం ఇంతకు ముందు ఉత్తర్వులో నిర్ణయించినట్లు అక్టోబరు 31న కాకుండా అక్టోబరు 22 వ తేదీన విడుదలచేయడానికి రాష్ట్రంలో చక్కెర ఫ్యాక్టరీలకు ప్రదుత్వం అనుమతి ఇచ్చింది ఈ విధంగా ఉత్తర్వులు జారీఅయ్యాయి

శ్రీ బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 20— కేంద్ర ప్రభుత్వ హోంశాఖ మంత్రి శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి మద్రాస్ నుంచి విమానంలో ఈ నెల 22న ఇక్కడకు వస్తారు మరుసటి రోజు ఇక్కడ నుంచి విమానంలో అయన దిల్లీ వెళతారు.

ఆరువేలమంది వెనుకబడిన జాతులవిద్యార్థులకుతోడ్పాటు

—ఈ ఏడాది రాష్ట్రంలో లభించే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 20— వెనుకబడిన తరగతులకు చెందిన ఆరువేల మంది పోస్టు మెట్రిక్ విద్యార్థులకు ఈ సంవత్సరం నాన్ రిసిడెన్షియల్ స్కాలర్‌షిప్ ప్రదుత్వం మంజూరుచేసే ప్రతిపాదన వున్నట్లు తెలుస్తున్నది.

అరవ తరగతినుంచి పోస్టుగ్రాడ్యుయేట్ తరగతుల వరకు ఉదివే వెనుకబడిన తరగతుల విద్యార్థులకు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్స్ మంజూరు చేస్తున్నారు.

వాళకాలకు, కళాశాలకు అనుబంధంగావున్నటి గుర్తించిన హాస్టల్‌లో వివసించే విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్స్ మంజూరు చేస్తున్నారు.

తలిదండ్రులతోవాటు వివసించే విద్యార్థులకు నాన్ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్ మంజూరు చేస్తున్నారు

ఇందుకు 1975-76లో 102.67 లక్షల రూపాయలు. 1976-77లో 107.67లక్షల మొత్తాన్ని కేటాయించారు.

వెనుకబడిన తరగతులవారి కోసం ప్రత్యేకంగా రాష్ట్రంలోవున్న మొత్తం 478 హాస్టళ్లలో 12 256 మంది విద్యార్థులు. పాఠశాలలు, కళాశాలల నివసాల నిర్మాణంకూడా చేపట్టే ప్రతిపాదన కలదు.

1976-77 లో ఈహాస్టళ్ల నిర్మాణానికి నలభై లక్షల రూపాయల మేరకు కేటాయించడం కూడా జరిగింది.

ధ్యానకుంఠ ఆర్థిక సహాయంతో పెద ఎత్తున హాస్టల్ భవనాలను నిర్మించాలని సంకల్పించారు.

మినిమోటార్ కార్ల అమ్మకంపై పన్ను రేటును ఎనిమిది నుంచి ఆరుశాతానికి కార్యక్రమ ప్రదుత్వం తగ్గించినట్టు వెంకటరావు వార్త.

మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదానికి సముచిత పరిష్కారం

కేంద్రంఆసక్తితోవున్నట్టు బ్రహ్మానందరెడ్డివెల్లడి

న్యూఢిల్లీ అక్టోబరు 20— మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాన్ని, రెండు రాష్ట్రాలకు అభ్యంతరంలేని విధంగా పరిష్కారం కనుగొనాలని కేంద్రప్రదుత్వం ఆసక్తితో వుందని కేంద్ర హోంమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి విస్మ ఇక్కడి చెప్పారు.

తమ మంత్రిత్వ శాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆ సమస్యపై కేంద్రం వెలువరించిన వివరించారు. ఆ వివయంలో తనకు బాధ్యత లేదని తప్పించుకోడానికి కేంద్రం ప్రయత్నించడం లేదని ఆయన సభ్యులకు హామీ ఇచ్చారు కొంత టూలాగాన్ని ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి బదిలీచేయడమంత చిన్న వివయం కాదని, ప్రజల మనోభావాలతో కూడిన సమస్యఅని హోంమంత్రి చెప్పారు

తేదీ నిర్ణయించక పోయినప్పటికీ సరిహద్దు రాష్ట్రాలకు గల అనుకూలతను అన్వేషించే కృషిని కేంద్రం కొనసాగిస్తుందని ఆయన తెలియజేశారు.

ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు తగ్గించడానికి అన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం గురించి ఆ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రధాన మంత్రి ఒప్పించవలసిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు

స్వాతంత్ర్యయోధులకు పెన్షన్లు చెల్లింపు వివయంలో కొన్ని రాయితీలను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు ఒక స్వాతంత్ర్యయోధునికి రాష్ట్ర ప్రదుత్వం నుంచి పెన్షను లభిస్తున్నదా లేదా? అన్నదానితో సంబంధం లేకుండా నెలకు 200 రూపాయల చొప్పున పెన్షన్ చెల్లించడానికి ప్రధాన మంత్రి అంగీకరించినట్టు ఆయన తెలియజేశారు.

కార్యాలయ పర్తు లిద్దరూ స్వాతంత్ర్యయోధులైతే, ఇద్దరికీ కలిపి యిప్పటివరకు మూడువందల రూపాయలు యిచ్చేవారు ఇకముందు విడివిడిగా ఒక్కొక్కరికి 200 రూపాయల చొప్పున యిస్తారు.

పెన్షను చెల్లించు దరఖాస్తు కేంద్రానికి పెట్టినా రాష్ట్ర ప్రదుత్వానికి పెట్టినా ఏ దరఖాస్తు ముందు పెడితే ఆ తేదీ నుంచి పెన్షన్ చెల్లిస్తారు.

జనవాక్కం

కార్మికులకు ఋణవిముక్తి పథకం

వర్వారాయ టెక్స్‌టైల్స్ కార్మికుల సంక్షేమార్థం మేనేజిమెంట్‌వారు ఎన్నో అభివృద్ధి పథకాలను అమలు జరుపుతున్నారు. వాటిలో ముఖ్యమైనది మేనేజిమెంట్‌వారు ఏర్పాటు చేసిన కార్మికుల "సేవింగ్స్-కమ్-క్రెడిట్ స్కీమ్".

ప్రతి కార్మికుడు తన జీతం నుంచి నెలకు రెండు నుంచి అయిదు రూపాయల పరకు ఈ పథకంలో పొదుపు చేసుకోవాలి. ఈ పొదుపు మొత్తాల నుంచి కార్మికులకు అవసరాన్ని బట్టి వడ్డీ శాతంతో తక్కువ వడ్డీకి అప్పులు ఇస్తారు.

ఈ స్కీమ్ ద్వారా కార్మికులు ఇప్పటికి సుమారు 15 వేల రూపాయలను పొదుపు చేశారు తిరిగి అప్పుగా పొందుతున్నారు. మేనేజిమెంట్ కూడా అవసరాన్ని బట్టి పది వేల నుంచి పాతిక వేల రూపాయల పరకు ఈ స్కీమ్‌కు వడ్డీ లేకుండా అప్పులు ఇస్తున్నది.

ఈ స్కీమ్ ద్వారా ఎంతో మంది కార్మికులు తాకట్ల నుంచి, కాబూలీ వాలాల బెదిరింపుల నుంచి బయటపడి ఆనందంగా వున్నారు

ఈ స్కీమ్‌లో వడ్డీగా వచ్చిన డబ్బును రెండేళ్ళ కొకసారి డివిడెండ్ రూపంలో తిరిగి కార్మికులకే పంచి పెడతారు

ఈ స్కీమ్‌ను రాష్ట్ర ప్రదుత్వం వారు గత నెల 20 తేదీన ఉత్తర్వు ఎం. ఎస్. నెంబరు 819 ద్వారా ఆమోదించారు.

ఇతర యజమానులు కూడా కార్మికులకు ఇట్టి స్వయం పోషక పథకాలను అమలు జరుపవచ్చు.

మేకా అచ్యుతరామయ్య,
మేనేజరు వర్వారాయ టెక్స్ టైల్స్ కాకినాడ

పని చేయని ఫైర్ ఇంజన్లు

కావలి ఎడవ వార్డులో 12 వ తేదీ సాయంత్రం రెండు పెద్ద గడ్డివాములు తగులబడిపోయాయి. కావలి ఫైర్‌స్టేషన్ నుంచి ఇంజన్ వచ్చినది కాని అది చెడిపోయి వున్నందున చిన్నపెత్తు ఏమీచేయలేకపోయినది వెంటనే నెల్లూరుకు ఫోను చేయగా ఇంజ వచ్చినది కాని మొదటి దానికి దీటో అయి ఏమీచేయలేదు

చెడిపోయి ఏమీచేయని ఇంజన్లన్నా ఎవరికి లాభమో అదికాదు గుర్తించడం అవసరం. అందుకు పెట్టే ఖర్చు నిరుపయోగమనిపిస్తున్నది

తగు శ్రద్ధవహించి ఇంజన్లను బాగుచేయించవలెనని లేదా కొత్త ఇంజన్లను పెట్టి ప్రజలకు సకాలంలో ఉపయోగపడేటట్లు చేయగలరని ఆశిస్తున్నాను.

చక్కా సత్యనారాయణగుప్త
అధ్యక్షుడు జిలా కాంగ్రెసు
కావలి, నెల్లూరు జిల్లా

నాటక కళాపరిషత్తు

వచ్చేజనవరి మొదటివారంలో నెలూరు టౌన్ హాల్‌లో నాటకాలు నాటికలు, సంగీతం, ఏకపాత్రాభినయం పోటీలు రాష్ట్ర స్థాయిలో జరుగుతాయి. ప్రవేశాంధ్రులు కూడాపోటీలలో పాల్గొనవచ్చు. పాల్గొనేవారిని చివరాలు వచ్చేనెల 15వ తేదీలోగా తెలియచేయవచ్చు

ఎ. వి. రమణయ్య,
సింహపురి ఆర్ట్స్ అకాడమి నెలూరు-1.

చిత్రసీమ

"తూర్పు - పడమర"

తమిళ చిత్ర రంగంలో కె. బాలచందర్ ప్రసిద్ధ దర్శకుడుగా, రచయితగా ఖ్యాతి సంపాదించారు.

సెక్యులరిజంలో మానవ ప్రతీకలు చేస్తూ సెంటిమెంట్స్‌తో రాసేతోపాటు మాటను సైతం ఆకర్షించుకోగల్గిన బాలచందర్ ఇటీవల తమిళంలో విశేషమైన "అవార్డు రాగంగళ్" చిత్రం.

సరికొత్త నడకలో వస్తింపబడిన ఈ చిత్ర కథను — "రాత మనవడు", "సంసారం సాగరం".

"తూర్పు - పడమర"లో నాగేష్

"పదుపు సంస్కారం" లాంటి సామాజిక చిత్రాలను ప్రతాప్ ఆప్టే ప్రొడక్షన్సు పతాకం క్రింద అందించిన నిర్మాత శ్రీ కె రామచంద్రమూర్తి తీసుకొని తెలుగులో "తూర్పు పడమర" పేరుతో చక్కగా చిత్రీకరించారు. ఈ చిత్రానికి దాసరి నారాయణరావు దర్శకత్వం రమేష్‌నాయుడు సంగీతం నిర్వహించారు.

ఓ తండ్రి కొడుకులు మరో తండ్రి కూతురు వయోభేదాన్ని మరచి పరస్పరాకర్షితులై ప్రేమించుకొన్నారు ఒకరికి తెలియకుండా మరొకరు విధి చేతులో కీలుబొమ్మలైన ఈ విచిత్ర జంటల ప్రణయకలవాలు ఎలాంటి పరిణామం చెందాయన్నదే ఈ చిత్రకథకు ఇవృత్తం.

తండ్రి కొడుకులుగా సత్యనారాయణ నరసింహరాజు; తన్నిహతులుగా శ్రీవిద్య, నూతన పట్ట మూడవి నటించిన ఈ చిత్రంలో హాస్యనటుడు నాగేష్ ఒక ప్రత్యేకమైన పాత్రను పోషించారు అక్టోబరు 28వ తేదీన విశాఖపట్నం అంతటా విడుదలకాబోతున్న ఈ చిత్రానికి శ్రీ వి. నారాయణరెడ్డి పాటలు వ్రాశారు.

వార్తలలోనివ్యక్తి

నోబెల్ బహుమతి గ్రహీత

మిల్టన్ ఫ్రైడ్‌మన్

నోబెల్ ఆర్థిక శాస్త్ర బహుమతులు ఇప్పటికి ఎనిమిది సారు ఇవ్వగా వాటిలో అరుదైన అమెరికనులే

డాక్టర్ మిల్టన్ ఫ్రైడ్‌మన్

గెలుచుకున్నారు. ఈ సారి కూడా ఒక అమెరికన్ డాక్టరే మిల్టన్ ఫ్రైడ్‌మన్ కె— అది లభించింది

ప్రపంచ రాజకీయాలపై, నిక్షిప్త వ్యవస్థలపై పెట్టుబడి పెంగంపై దాదాపు కాలంగా అమెరికా ప్రభావం ఎక్కువగా వుంది అంతకంటె ఎక్కువగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికన్ ప్రభావం వుంది. అమెరికన్ డాలర్ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో కేంద్రబిందువు కావడం ఇందుకు ముఖ్య కారణం. బహుశా ఈ కారణానే అమెరికన్ ఆర్థిక వేత్తల ప్రభావం కూడా ప్రపంచ ఆర్థిక సిద్ధాంతాలపై వుండడంలో ఆశ్చర్యం లేదు

ఆధునిక ఆర్థిక శాస్త్రాన్ని చింతనను ఒక మలుపు త్రిప్పి కొత్త పంథాకు పట్టించినవాడు జాన్ మేనార్డ్ కీన్స్. ఆయన సిద్ధాంతాన్ని కీనీషియన్ రివల్యూషన్"గా ఆర్థిక వేత్తలు పరిగణిస్తారు 1940 ప్రాంతాలలో సంభవించిన ఆర్థికమాంద్యం తర్వాత ఆయన ప్రభావం వివిధ క్యాపిటలిస్టు దేశాలలో ఆర్థికచింతనపై ముఖ్యంగా ప్రభుత్వ విధానాలపై చాలా ఎక్కువగా పడింది

అయితే కీన్సు ఆర్థిక సిద్ధాంతాలు తాత్కాలికంగా వచ్చి పోయే ఆర్థిక సమస్యలకు తప్ప ఉపయుక్తం కావన్న భావన వచ్చింది. ఆ తర్వాత వచ్చిన సిద్ధాంతాలు కీనీషియన్ సిద్ధాంతానికి ప్రతి విప్లవంగా వచ్చాయి వాటిలో ఫ్రైడ్‌మన్ సిద్ధాంతాలు ముఖ్యమైనవి. ఈయన తన్నుతాను లిబరల్‌వాదిగా చెప్పుకున్నా ఎలాంటి ఆయనను కన్జర్వేటివ్‌గా పరిగణిస్తారు.

డాక్టర్ ఫ్రైడ్‌మన్ న్యూయార్క్ రాష్ట్రంలో ఒక పేద కుటుంబంలో జన్మించారు ఆయన రట్జర్స్ యూనివర్శిటీ ఎట్టకేలకు కొలంబియా యూనివర్శిటి నుంచి ఆయన పిహెచ్ డి తీసుకున్నారు. కొంతకాలం అమెరికా ఆర్థిక శాఖలో పనిచేశారు. విస్కాన్సిన్, మినెసోటా యూనివర్శిటీలలో ఆయన ఆర్థికాచార్య

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

షార్ట్ టెండరు నోటీసు No. 7-76-77 - Dt 6-10-76

ఈ క్రింద వివరించిన పనులను ఎల్. ఎస్. మరియు కే 2 కాంట్రాక్టు పద్ధతిమీద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి విశాఖపట్నం వారిచేత సీలువేసిన టెండర్లను ఎ పి ఎస్. ఆర్. టి సి. కి చెందిన రిజిస్టర్డ్ కంట్రాక్టర్లు మరియు ఈ ఆఫీసు నందు తేదీ 30-10-76 నాడు మధ్యాహ్నము 3 గంటల వరకు తీసుకోవబడి అదే దినమున సాయంత్రం 3-30 గంటలకు తెరువబడును ఏ డబ్బు డి. ఆర్ అండ్ టి.) రైల్వే మున్సిపాలిటీలు వగైరాల కాంట్రాక్టర్లుకూడా తాము కార్పొరేషన్ నందు రిజిస్టరు చేయించుకొను వరకు పైన పెండ్లి దాఖలు చేయవచ్చును. టెండర్లు తెరువబడు సమయము, టెండర్లు గాని లేక వారి అధికారము గల ప్రతినిధులు గాని హాజరగుటకు అనుమతింపబడెదరు.

వరుస నెంబరు	పని పేరు	ప్రథమదరావతుసొమ్ము: పనివిలువ సుమారు లక్షలలో	కంట్రాక్టు వ్యవధి	1½% వంతున డి. డి	1% వంతున డి. డి.	పని పూర్తి గడువు	టెండరు డాక్యుమెంటు విలువ
1.	రాజమండ్రి వద్దగల గోకవరం బస్సుస్టాండు నందు 50'×10 పరిమాణంలో పాసింజరు షెల్టరు నిర్మించుట. యార్డులభివృద్ధి పనులు చేయుట	రు. 0.19 లక్షలు	కే. 2	రు. 290/-	రు. 190/-	ఒకనెల	రు. పై. 10-50
2.	రాజమండ్రి వద్దగల కోటిపల్లి బస్సుస్టాండు నందు 30'×10' పరిమాణంతో పాసింజరు షెల్టరు నిర్మించుట. యార్డుకు అభివృద్ధి పనులు చేయుట	0.125 లక్షలు	కే 2	190/-	125/-	డిటో	డిటో
3.	రాజమండ్రి వద్ద బస్‌డిపో యార్డునందు సి.సి. పేవ్‌మెంటు ఏర్పాటు చేయుట	0 55 లక్షలు	ఎల్.ఎస్.	825/-	550/-	రెండు నెలలు	26-00
4.	అమలాపురం నందు వెక్టన్ ఆఫీసు మరియు సోర్టు షెడ్ ఏర్పాటు చేయుట	0 305 లక్షలు	కే. 2	410/-	305/-	డిటో	డిటో
5.	అమలాపురంనందు బస్‌స్టేషన్ భవనమునకు ఎలక్ట్రిఫికేషన్ ఏర్పాటు చేయుట	0 50 లక్షలు	ఎల్.ఎస్.	750/-	500/-	ఒకనెల	డిటో

టెండరు డాక్యుమెంట్లకై పంపుకొను దరఖాస్తులలో టెండరు డాక్యుమెంట్ల ఖరీదును బ్యాంకు డ్రాఫ్టువారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎ.పి.ఎస్ ఆర్ టి సి విశాఖపట్నం వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యే బ్రాంచిలోనైనా చెల్లించి పొందిన బ్యాంకు డ్రాఫ్టుతో కూడ పైన పేర్కొనబడిన తేదీకి మించకుండా చేరునట్లు పంపవలెను. టెండరు డాకుమెంట్లు ఖరీదుతో సంపని దరఖాస్తులు లేక ఈ క్రింద వివరించిన తేదీ దాటిన తరువాత అందుకొనబడిన టెండరు నిరాకరింపబడవచ్చును టెండరు డాక్యుమెంట్లను స్వయముగా పొందవచ్చును. లేక వారి అధికారముపొందిన యే ప్రతినిధులద్వారా పొందవచ్చును

1. టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు
2. ఏ నిధిలోగాని టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తిరుగు జమ ఇవ్వబడదు
3. యే కారణమును తెలుపక యే టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా పాక్షికముగా లేక పూర్తిగానిరాకరించుటకు లేక టెండర్లను వాయిదా వేయుటకు ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎ పి ఎస్ ఆర్ టి.సి. విశాఖపట్నం వారు అధికారమును రిజర్వు చేసుకొని యున్నారు
4. టెండర్లు, తమ టెండరను ఇనీషియేటర్కు క్లియరెన్సు సర్టిఫికెటుకు జతపర్చి పంపుకొనవలెను.
5. పై పనులకు సంబంధించిన పూర్తి వివరములు ఈ క్రింది సంతకము దారుని వద్ద (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వద్ద) తనిఖీకి లభించును.
6. పై పనులన్నింటికి దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ మరియు వేళ 25-10-76 సాయంత్రము 4 గంటలు
7. పై ఆయిదుముగ్గురు పనుల కన్నింటికి సంబంధించి టెండరు షెడ్యూళ్ళు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. విశాఖపట్నం వారి చేత తేదీ 27-10-76 నుండి 29-10-76 వరకు జారీ చేయబడును.
8. నిరుద్యోగులైన ఇంజనీరింగు పట్టభద్రుల విషయములో వారికి దరావత్తు సొమ్ము లక్ష యానాయల వరకు మినహాయింపబడు విషయంఆలోచింపబడును.

(సం)..... ఎగిక్యూటివ్ ఇంజనీర్.
విశాఖపట్నం.

APSRTC 271/76

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు. నెల్లూరు

చిట్ టెండరు నోటీసు

నెంబరు : 17/76-77 తేదీ 6-10-1976

నిలువేసిన టెండర్లు లమ్‌సమ్ కంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనముల శాఖ నెల్లూరు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే ఈ క్రింద ఉపహరింపబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేదీ 17-11-76. మధ్యాహ్నము 3-00 గంటల వరకు (ఐ యస్.టి) నెల్లూరులో వారి కార్యాలయము వద్ద తీసికొనబడును. టెండర్లు అదేరోజు మధ్యాహ్నము 3-30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచేగాని, వారిద్వారా అధికారము పొందినవారిచేగాని తెరువబడును ఆలస్యముగా చేరిన టెండర్లు పరిగణింపబడవు.

టెండరు షెడ్యూలు కోరువారు తాము నివిలు పనులకు సరియగు కాపులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనుల శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

వరుస నెంబరు	పని పేరు	ప్రథమ దరావత్తు సొమ్ము: కనీస పని విలువ బ్యాంకు డ్రాఫ్టు రూపేణ	బ్యాంకు గ్యారంటీ లేదా ఎస్.డి.ఆర్ రూపేణ	పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూళ్ల వెల	పని పూర్తి గడువు	టెండరు తెరువు తేదీ
1	2	3	4	5	6	7	8
1.	30 పడకల పైద్యశాల మరియు దానికి సంబంధించిన ఇతర భవనములు రెడ్డి పాళెంగోట నెల్లూరు జిల్లాలో కట్టుట	రూ॥ 12,000/-	రూ॥ 8,000/-	నెల్లూరు	రూ॥ పై 103-00	12 నెలలు	మధ్యాహ్నము

టెండరు షెడ్యూలుకు కోరువారు టెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు రహదారులు మరియు భవనములు, నెల్లూరు వారికి 5-11-76 తేదీ సాయంత్రం 5-00 గంటలలోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలయును. దరఖాస్తులతో టెండరు షెడ్యూలు ఖరీదు అవసర కాలములో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదారులు మరియు భవనములు డివిజను వారి పేరిట "882 P W, iii Other remittances" పద్దునకు ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసిన చలానా జతచేసి పంపవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితుల యందును వాపసు ఇవ్వబడదు

పైన ఉదహరించిన ప్రకారము ప్రథమ దరావత్తు సొమ్ము సదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదారులు మరియు భవనములు డివిజను వారి పేరిట "843 సివిలి డిపాజిట్స్-1 రెవిన్యూ డిపాజిట్సు"కు చెల్లించిన చలానాను సదరు టెండరుతో జత పర్చవలయును అట్లు ప్రథమ దరావత్తు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడని టెండర్లు పరిగణింపబడవు బ్యాంకు గ్యారంటీ దాఖలు జతపరచలేని పరిస్థితులలో ఆ మొత్తము కూడా చలానాగా కట్టి టెండరుతో జతపర్చవలెను. ఆదాయపు పన్ను శాఖవారిచే పరిశీలించి చేయుండి పూర్తిపన్ను చెల్లించిన దాఖలా సర్టిఫికేటును టెండరుతో జతపర్చవలెను. ప్రథమ దరావత్తు సొమ్ము రు॥ 10,000/- మించిన మొత్తమునకు చలానా బదులు బ్యాంకు గ్యారంటీ ఇచ్చుటకు అనుమతింపబడినది.

టెండరు షెడ్యూలులు 10-11-76 తేదీనుండి 14-11-76 వరకు పైన ఉదహరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయంనుంచి ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో పొందవలయును. పోస్టుద్వారా టెండరు షెడ్యూలులు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము వద్దకు వచ్చు వ్యయముగా తీసుకొనవలయును.

సదరు సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ టెండరునైనను లేదా మొత్తము టెండర్లనైనను ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కలిగియున్నారు.

జి. ఆల్ బర్ట్,
సూపరింటెండింగు ఇంజనీరు ప్రజాపనులు,
రహదారులు మరియు భవనముల శాఖ,
నెల్లూరు సర్కిలు నెల్లూరు.

1661/Advt/(6)/15-10-76

సలాల్ సమస్యపై ఇండో-పాక్ చర్చలు తిరిగి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 20— సలాల్ ప్రాజెక్టు నిర్మాణం సమస్యపై ఇండియా-పాకిస్తానల మధ్య ఉప్పుతస్థాయి అధికార సమావేశం నిన్న శ్రీనగర్‌లో ప్రారంభమైనట్టు రేడియో పాకిస్తాన్ నిన్న ప్రకటించింది.

ఈ చర్చలలో పాల్గొంటున్న భారత ప్రతినిధివర్గానికి నిదేశంగా శాఖ కార్యదర్శి శ్రీ జె. ఎస్. మెహతా నాయకత్వం వహిస్తున్నారు.

ఉపగ్రహాల ద్వారా సహజ వనరుల అన్వేషణ

సమితిలో ఇండియా విజ్ఞప్తి

న్యూయార్క్, అక్టోబరు 20— ఉపగ్రహాలద్వారా భూగర్భ వనరులను తగుగోనే పద్ధతి (రిమోట్ సెన్సింగ్) జాతీయ అభివృద్ధికి తోడ్పడగలదని ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వర్తమాన దేశాలకు పూర్తిగా లభింపజేయాలని అరుణాచలప్రదేశ్ ముఖ్యమంత్రి భారత ప్రతినిధివర్గ సభ్యుడు అయిన శ్రీ పి. కె. తంగను నిన్న ఐక్యరాజ్య సమితి రాజకీయ కమిటి సమావేశంలో "శాంతియుత ప్రయోజనాలకు రోదసి వినియోగం" అనే అంశంపై చర్చలో పాల్గొంటూ అన్నారు

సహజ వనరులపై ఆయా దేశాలకుగల సార్వభౌమ్యహక్కు "రిమోట్ సెన్సింగ్" పద్ధతిని ప్రపంచ మంతటికీ విస్తరింపచేయడానికి అవరోధం కారాదని ఆయన అన్నారు.

ఈ విషయంలో న్యాయ నిబంధనలకు లోబడి పనిచేసే కృషి భారత దేశానికి సమ్మతమేనని ఆయన అన్నారు

రాజ్యాంగం సవరణ బిల్లుపై 23, 24 తేదీలలో హైదరాబాద్‌లో గోష్ఠి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు అక్టోబరు 20—రాజ్యాంగం 44వ సవరణపై హైదరాబాద్‌లో 23 24 తేదీలలో ఒకగోష్ఠి జరుగుతుందని రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి మొన్న ఇక్కడి చెప్పారు

ఆయన స్థానిక బార్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ గోష్ఠిలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి కె బరువా, శ్రీ స్వర్ణసింగ్ మహారాష్ట్ర తదితర రాష్ట్రాల ప్రధాన న్యాయమూర్తులు వాల్గొనగలరని తెలియజేశారు

ఈ గోష్ఠికి పెద్దసంఖ్యలో రావలసిందిగా ఆయన కిన్నాలు న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు శ్రీ జి నాగలక్ష్మిరెడ్డి స్వాగతం చెప్పారు సభకు శ్రీ పి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పి సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేశారు.

వర్గీకృత ప్రకటనలు

పుస్తకం

10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు మార్చి-1977 బోర్డు సర్కులర్-ది 9ఎ ప్రశ్నలు- జవాబులతో వెల రూ 2-50 స్వస్తిక్ ఇంగ్లీ- వాసి బుక్ వెల రూ 6-25.

స్వస్తిక్ బుక్ డిపో రాజమండ్రి-1

వేలము నోటీసు

సదరన్ రోడ్ వేస్ లిమిటెడ్
లబ్బీపేట బందరురోడ్
విజయవాడ-10

మా లాస్ట్ ప్రోపర్టీ డిపో విజయవాడ నుండి దొంగిలించి తీసుకొనక విల్వయున్న సామానులు ది 31-10-76 ఆదివారం ఉదయం గం. 11-00 లకు పై మా ఆఫీసు ఆవరణలో బహిరంగముగా వేలము వేయబడును.

వేలంపందుహాల్లోనువాయిది. 31-10-76 ఉదయం గం. 9-00 నుండి గం. 10-30 నిముల వరకు ప్ర సువహరించిన మా ఆఫీసు నందు రు. 25-00 లు దరావతుగా చెల్లించి రశీదుపొంది యుండవలెను.

మేనేజరు.
సదరన్ రోడ్‌వేస్ లిమిటెడ్

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ వారికి సుమారు రు 30,000.00లు విలువగలిగిన పుస్తకముల టెండింగు ఎంచేయ వలసియున్నది. దీనికిగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఇందుకు గాను రు 1500/- లు ప్రభుత్వ ట్రెజరీ నందు "847-Deposits of local funds Other funds-library funds of Zilla Grandhalaya Samstha, Krishna" అను హెడ్‌నకు జమకట్టి సదరు చలానా టెండరుతో ది. 8-11-76లోగా ఎంచవలయును మరియు అదేరోజు సాయంత్రము గం. 4-30 ని.లకు టెండరుదార్ల సమక్షములో టెండర్లను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో తెరువబడును. ఇతర వివరములను ఈ ఆఫీసు నుండి ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

(సం) పి చంద్రశేఖరరావు
కార్యదర్శి
కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ
మచిలీపట్నం

జాతీయ లక్ష్యాల సాధనకు సైన్సు, టెక్నాలజీల ఉపయోగం

—ప్రొఫెసర్ నూరుల్ హసన్ ఉద్బోధ

మద్రాస్, అక్టోబర్ 20—దారిద్ర్యాన్ని నిరుద్యోగాన్ని నిర్మూలించాలన్న జాతీయ లక్ష్యాలను సాధించడానికి దేశంలోని శాస్త్ర విజ్ఞానాన్ని సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించవలసిందిగా కేంద్ర విద్యుత్ విద్యా శాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హసన్ నిన్న ఇక్కడ కోరారు

ఇక్కడి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రారంభించిన "నిధాల అధ్యయన కేంద్రానికి" కేంద్రమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ ఆ కేంద్రం పంపిణీచేసిన కార్యక్రమాలపాలు చాలా ప్రాముఖ్యం గలవని అభివర్ణించారు

ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ శాస్త్రవేత్తలు సాంకేతిక నిపుణులు కూడ ముందు ఏమిచేయ జాలరని చక్కగా నిర్వచించిన సాంఘిక లక్ష్యాలను సాధించడానికి ఉపయోగించినప్పుడే శాస్త్ర విజ్ఞానం సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి చెందుతాయని సంఘం అభివృద్ధి చెందడం సైన్సు టెక్నాలజీల అభివృద్ధిచెందడం ఒకదానిపై మరొకటి ఆధారపడి వున్నవని అన్నారు సంఘంతోను ప్రకృతితోను సామరస్యంగా జీవించడానికి వీలుగా ప్రజల పరిస్థితులను మెరుగుపరచే కృషి జరుగుతున్నదని. ఇటి పరిస్థితులలో ప్రస్తుతతరం అవసరాలను మాత్రమే కాకుండా రాబోయే తరాలవారి అవసరాలనుకూడా దృష్టిలో పెట్టుకొనడ మవసరమని ప్రొఫెసర్ నూరుల్ హసన్ ఉద్బోధించారు

రూపాయి-రూబుల్ మారకం రేటుపై ఢిల్లీలో చర్చలు

ఒప్పందం కుదరకుండా ముగిసినట్టు వెల్లడి

న్యూఢిల్లీ అక్టోబరు 20 — రూపాయి రూబుల్ మధ్య కొత్త మారకం రేటును ఏర్పరచడానికై భారత రష్యన్ ప్రతినిధి వర్గాల మధ్య ఇక్కడి మూడవసారి జరిగిన చర్చలు ఒప్పందం ఏదీ కుదరకుండానే ముగిశాయి

ఈ వ్యవహారంలోని క్లిష్టతలను దృష్టిలో వారంరోజులు జరిగిన ఈ చర్చలలో కొంత పురోగతి సాధించినా ఒప్పందం పొద్యంకాలేదని అధికార వర్గాల వారు వివరించారు

కింగ్‌స్టన్‌లో త్రొక్కిసలాట: ఐదుగురు పిల్లల మృతి

కింగ్‌స్టన్, అక్టోబరు 20— కింగ్‌సన్ నేషన్ పోర్టు స్టేడియంలో మొన్న జరిగిన త్రొక్కిసలాటలో అయిదుగురు పిల్లలు చనిపోయారు. క్షతగాత్రులు వంద మంది గాయపడ్డారు.

ఆకస్మికంగా గాలివాన రావడంతో స్టేడియంలో ప్రేక్షకులు ఒక్కసారి బయటకు పోవడానికి ప్రయత్నించగా గేట్ల వద్ద జరిగిన త్రొక్కిసలాటలో ఈ దుర్ఘటన జరిగింది.

జమైకా జాతీయపోరుల దినోత్సవం సందర్భంగా అయిదు వేలమంది ప్రదర్శనలు జరుపుతున్న సమయంలో ఆకస్మికంగా గాలివాన రావడంతోతలకిస్తున్న 30 వేలమంది ఒక్కసారి బయటకు పోవడానికి ప్రయత్నించారు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, గుంటూరు-4

చిట్ టెండరు నోటీసు

నెం. 13/76-77 తేదీ: 5-10-76

ఈ దిగువ షెడ్యూలులో ఉపహరించబడిన పనులకు లమ్‌సమ్ కంట్రాక్టు పద్ధతిలో నిలువేయుండి టెండర్లు ఈ దిగువ పంక్తిలో పేర్కొనబడినవి తేది 24-11-76 సాయంత్రము 3-30 గంటల వరకు తీసుకొనబడి అదే రోజున సాయంత్రం 3 గంటల 40 నిమిషములకు తెరువబడును

సదరు పనులకు ఎదురుగా చూపబడిన తరగతి మరియు స్థితిగతుల కంట్రాక్టరు ఈ దిగువ సూచించిన పనులు చేయుటలో అనుభవముగల పేరొందిన వరములు టెండర్లు పెట్టుటకు అర్హులు

టెండరు పిటగోరు అప్లికేషన్లు షెడ్యూలు ఖరీదు నిమిత్తము ప్రం షెడ్యూలులకు సదరు పనికి ఎదురుగానున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పేర ఏదైన ఒక ప్రభుత్వ ట్రెజరీలో "882 P W iii Other remittances" పద్దునకు చెల్లించవలెను సదరు చలానా మరియు తమ రిజిస్ట్రేషను దాఖలా మరియు తమ పూర్వ అనుభవముల తేదీలు దాఖలా జతపరచి టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులను ఈ క్రింది సంతకముదారునికి 10—11—76 లోగా చేరునట్లు పంపవలెను.

టెండరు షెడ్యూలు 10—11—76 నుండి 19—11—76 వరకు కార్యాలయము పనిచేయు వేళలో స్వయముగా గాని లేక అధికారము పొందిన ఏజెంటు ద్వారాగాని పొందవచ్చును టెండరు షెడ్యూలు ఖరీదు ఎటి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు

వరుస నెంబరు	పని పేరు	పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు R&B	టెండరు షెడ్యూలు ఖరీదు	దరావత్తు సొమ్ము: టెండరుతో జత పరచవలసిన డిపాజిట్	పనిని పూర్తి చేయవలసిన కాలము	టెండరు తెరువు తేదీ మరియు సమయము
1	2	3	4	5	6	7	8
1.	బండ్లమోటు నుండి రమిడివేరు రోడ్డును వెడల్పుచేయుట. మోటు రోడ్డు తారురోడ్డు వేయుటకు కి మీ 16 00 నుండి 24 510 పరిధిలోగల కి. మీ 16 10 నుండి 21 00	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ప్రస్తుత బాధ్యత)	రు. పై. 104 26	రు. 9526/-	రు. 6950/-	18 నెలలు	1 2 తరగతులు (సివిలు)
2.	మాచర్ల - కారంపూడి - విమకొండ రోడ్డు వెడల్పుచేయుట మిట్టలు రోడ్డు తారురోడ్డు వేయుటకు కి మీ 25/8 నుండి 26/8 పరిధిలోగల కి మీ 0 00 నుండి 0 00	-డిటో-	62 15	6700/-	4500/-	18 నెలలు	3వ తరగతి అప్రైజి
3	-డిటో- పరిధిలోగల కి మీ 15.00 నుండి 20 00-	డిటో-	104 25	11700/-	7800/-	18 నెలలు	2వ తరగతి అప్రైజి
4	-డిటో- పరిధిలోగల కి మీ 20 00 నుండి 25 80	-డిటో-	104.25	10800/-	7200/-	18 నెలలు	2వ తరగతి అప్రైజి
5.	గుంటూరు-హైదరాబాదు రోడ్డుకి మి 140-00 నుండి 142 84 తారురోడ్డు వేయుట	-డిటో-	52 15	1800/-	1200/-	12 నెలలు	3వ తరగతి అప్రైజి
6.	గుంటూరు - హైదరాబాదు రోడ్డు కి మి. 77 160 నుండి 86 60తారు రోడ్డువేయుట	-డిటో-	52 15	5700/-	3800/-	12 నెలలు	3వ తరగతి అప్రైజి
7.	గుంటూరు- హైదరాబాదు రోడ్డు తారు రోడ్డు వేయుట కి మి 68 110 నుండి 70 725	-డిటో-	52 15	2355/-	1570/-	12 నెలలు	3వ తరగతి అప్రైజి
8	గుంటూరు- హైదరాబాదు రోడ్డుకి మి 93 460 నుండి 96 472 తారురోడ్డు వేయుట	-డిటో-	52.15	2295/-	1530/-	12 నెలలు	3వ తరగతి అప్రైజి
9	గుంటూరు-హైదరాబాదు రోడ్డుకి మి 105 00 నుండి 107. 80 తారురోడ్డు వేయ	పసరావు పేట	52. 15	1860/-	1210/-	12 నెలలు	3వ తరగతి అప్రైజి
10.	గుంటూరు-హైదరాబాదు రోడ్డుకి మి. 110.00 నుండి 111 00 తారురోడ్డు వేయుట	-డిటో-	52.15	1695/-	1130/-	12 నెలలు	-డిటో-
11	గుంటూరు-హైదరాబాదు రోడ్డుకి మి 130 00 నుండి 131 40 తారురోడ్డు వే	-డిటో-	52 15	2130/-	1420/-	12 నెలలు	-డిటో-
12	కిన్నూలు - గుంటూరురోడ్డు కి మి 248 63 నుండి 252 32 వెడల్పు చేయుట తారురోడ్డు వేయుట	-డిటో-	52 15	6000/-	4000/-	12 నెలలు	-డిటో-
13	కిన్నూలు- గుంటూరు రోడ్డు కి మి 189 57 నుండి 197 00	-డిటో-	52.15	2010/-	1340/-	12 నెలలు	-డిటో
14	మెదరమెట్ల-నకరికలు రోడ్డు కి మి 46 84 నుండి 53 00 తారు రోడ్డు వే	-డిటో-	52 15	2490/-	1660/-	12 నెలలు	-డిటో-
15	మాచర్ల - కారంపూడి - విమకొండ రోడ్డు కి మి 64 40 నుండి 73 00 తారు రోడ్డు వే	-డిటో-	52 15	2445/-	1630/-	12 నెలలు	-డిటో-
16	గుంటూరు హైదరాబాదు రోడ్డుకి మి 19 00 నుండి 29 60 తారు రోడ్డు వేయుట	-డిటో-	52 15	6585/-	4390/-	12 నెలలు	-డిటో-
17	కిన్నూలు గుంటూరు రోడ్డు కి మి. 262 లో కొత్త రోడ్డువేయుట	-డిటో-	52.15	2760/-	1840/-	12 నెలలు	-డిటో

(సం) — — — —
సూపరింటెండింగు ఇంజనీరు,
ఆర్ అండ్ బి సర్కిలు గుంటూరు-4

1660/Advt/76/15-10-76



రాష్ట్రంలో చిన్నతరహా నీటివనరుల అభివృద్ధికి సమగ్ర పథకం: ముఖ్యమంత్రి వెల్లడి

విశాఖపట్నం, అక్టోబరు 19—రాష్ట్రంలోని నీటివనరుల సర్వే అనంతరం చిన్న తరహా నీటి వనరుల అభివృద్ధికి సమగ్ర పథకం ఒక దానిని చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.

తొమ్మిది లక్షల ఎకరాలకు తలపెట్టిన తుమ్మడిగెడ్డ రిజర్వాయరు పథకానికి శంకుస్థాపన జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం వెల్లడించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం అసంపూర్తిగా వున్న మైనర్ ఇరిగేషన్ పథకాలన్నింటిని ఒక ఏడాదిలో పూర్తిచేయాలని, కొత్త వాటిని రెండుమూడేళ్ళలో పూర్తిచేయాలని యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

చిన్న తరహా నీటి వనరుల శాఖ మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి ప్రసంగిస్తూ, ఈ ఏడాది విశాఖజిల్లాలో 180 చెరువులను మరమ్మతు చేయడం జరిగిందని, వీటిక్రింద 4300 హెక్టారుల భూమి పారుతుందని అన్నారు.

రాజధానిలో జాతీయ సమైక్యతా సదస్సు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 19—జాతీయ సమైక్యతా సదస్సును రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ ఈ నెల 31వ తేదీన ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తారు.

జాతీయ సమైక్యతను పటిష్టం చేయడానికి గైకొనదగు చర్యలను గురించి ఈ సదస్సులో చర్చించనున్నారని ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, రాష్ట్రమంత్రి శ్రీ కె. వి. కేశవులు తెలిపారు.

జాతీయ సమైక్యతను పటిష్టం చేయడానికి విద్యారంగంలో తీసుకోవలసిన సంస్కరణలను గురించి, జిన్న సంస్కృతుల పరిపోషణం గురించి, రాజకీయ సంస్కరణలను గురించి కూడా సదస్సులో చర్చిస్తారు.

సామర్లకోటలో వరిచేలకు సుడితెగులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, అక్టోబరు 20— సామర్లకోట సంవత్సరి సమితికి చెందిన మేడపాడు గ్రామంలో 455 ఎకరాలకు పెద్దాపురంలో 173 ఎకరాలకు, కాండ్రేగులంలో 100 ఎకరాలకు, వంపరలో 134 ఎకరాలకు పిఠాపురపు గ్రామంలో 86 ఎకరాలలోని వరి పంటకు దోమకాటు తెగులు కనబడింది.

వ్యవసాయ శాఖ అధికారులు శ్రీ ఎన్. వి. సుబ్బయ్యదారి శ్రీ త్రిమూర్తుల ఆయా గ్రామాలు వెళ్ళి నివారణ చర్యలు గైకొంటున్నారు.

భద్రతామండలిలో మూడు పశ్చిమ రాజ్యాల వీటో

దక్షిణాఫ్రికాకు ఆయుధ సరఫరాపై ఆంక్షలు విధించాలన్న తీర్మానానికి అవరోధం

న్యూయార్క్, అక్టోబరు 20—దక్షిణాఫ్రికా జాతి దురహంకార ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి నమీబియాకు స్వాతంత్ర్యం ప్రదానం చేసేటు చేయడానికి ఆ దేశానికి ఆయుధాల సరఫరాపై ఆదేశపూర్వకంగా ఆంక్షలు విధించాలని తీర్మానంపై భద్రతా మండలిలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్—మూడు దేశాలు వీటో ప్రయోగించాయి.

బెనిమ్, గుయానా లిబియా, టాంజానియా తోడుగా ఏడు దేశాలు ఈ తీర్మానాన్ని ప్రయోగించాయి

భద్రతామండలిలోని 15 దేశాలలో 10 దేశాలు ఈ తీర్మానాన్ని బలపరచగా మూడు దేశాలు వీటోద్వారా దాని ఆమోదాన్ని నిరోధించాయి. ఇవాళ, ఇటలీ వోటింగ్‌లో పాల్గొనలేదు.

"ఆఫ్రికా ప్రజల ఆశయాలపట్ల వారి నిర్లక్ష్యవైఖరికి" ఈ వీటో ప్రయోగం దిద్దుబాటవుతుందని టాంజానియా ప్రతినిధి సలీమ్ ఎ. సలీమ్ భద్రతా మండలిలో విశదంగా విమర్శించారు.

దక్షిణాఫ్రికా జాతి దురహంకార ప్రభుత్వానికి తమముద్దరును ఈ రూపంలో ప్రకటించడంద్వారా నమీబియాలోను, మొత్తం ఆఫ్రికా దక్షిణ ప్రాంతంలో మరింత రక్తపాతానికి అమెరికా, బ్రిటను ప్రాన్సులు దారి తీస్తున్నాయని ఆయన అన్నారు

జపాన్, ఇటలీలు వోటింగ్‌లో పాల్గొనకపోవడాన్ని విమర్శిస్తూ "ప్రస్తుత పరిస్థితులలో వారి చర్య నమీబియాపై దక్షిణాఫ్రికా అక్రమ ఆక్రమణకు మద్దతుగానే భావించవలసివస్తుందని" సలీమ్ అన్నాడు.

భద్రతా మండలిలో ఒక తీర్మానంపై మూడు దేశాలు ఏకీభావంతో వీటో ప్రయోగించడం ఇది మూడవ సారి యం. 1974 లో సమితినుంచి దక్షిణాఫ్రికా బహిష్కరణను నిరోధించడానికి, 1976లో ఆ దేశానికి ఆయుధాల సరఫరాపై ఆంక్షల విధింపును అడ్డగించడానికి ఈ మూడు దేశాలు వీటో ప్రయోగించాయి

"సమయం రీత్యా సారాంశం రీత్యా" ఈ తీర్మానం అనుచితమైనదని బ్రిటిష్ ప్రతినిధి జేమ్స్ ముర్రే వ్యాఖ్యానించారు.

సాగర్ ఎడమకాల్వ చివర భూములకు నీటి సరఫరా

—మిర్యాలగుడాలో శ్రీ చౌక్కారావు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ, అక్టోబర్ 20—నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతం కాల్వ చివర ప్రాంతం భూములకు సైతం నీరు అందడానికి అధికారులు యంత్రాంగాన్ని అంతా వినియోగించవలసిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జె. చౌక్కారావు విన్న మిర్యాలగుడాలో చెప్పారు.

మిర్యాలగూడా తాలూకాలో కమాండ్ ఏరియాలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తూ ఈ ప్రాంతంలో కనివిని ఎరుగని రీతిలో అనావృష్టి పరిస్థితి నెలకొన్న కారణంగా పరిస్థితి రెట్టింపైనవని ఆయన చెప్పారు. అయితే కాల్వ చివరి భూములలో ఎండలు దెబ్బతినకుండా చూడడానికి అధికారులు కృషి చేయగలమని మంత్రి హామీ ఇచ్చారు.

కమాండ్ ఏరియాలో నీటిని పొదుపుగా వినియోగించి వర్షాలను అనుసరించి ఆ భూములకు సక్రమంగా నీరు సరఫరా అయ్యేటట్టు చూడడానికి రెవిన్యూ అధికారులు ఇతర అధికారులు కృషి చేయగలరని శ్రీ చౌక్కారావు వివరించారు.

నిబంధనలను ఉల్లంఘించి నీటిని పెట్టుకొనేవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు గైకొనగలదని ఆయన హెచ్చరించారు.

కాల్వల బాగుచేత, ఆయకట్టు ప్రాంతాల రోటాయింపులు, ఒక పొలం నుంచి మరొక పొలానికి నీరు సరఫరా చేయడం వంటి తదుపరి చర్యలు గైకొనాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

ఈ చర్చలలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ టి. ఎన్. ఆర్. రావు జిల్లా కలెక్టర్ శ్రీ వాగ్మారే, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

ఈదులగూడెం కుటుంబ నియంత్రణ శిబిరం

మంత్రి శ్రీ చౌక్కారావు అంతకు ముందు మిర్యాలగూడా సమితిలోని ఎడులగూడా కుటుంబ నియంత్రణ శిబిరాన్ని సందర్శించారు.

ఈ శిబిరంలో ఒక రోజులో 105 మందికి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేశారు.

ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం

ఆలిండియా రేడియో "పలెసీయులు" కార్యక్రమం ఆరవ వార్షికోత్సవం సందర్భంలో ఇక్కడి ఏర్పాటుచేసిన ఎగ్జిబిషనుకు ఆలిండియా రేడియో హైదరాబాద్ స్టేషన్ డైరెక్టర్ శ్రీ వి. వెంకటేశ్వర్లు ప్రారంభోత్సవం చేశారు

మాజీ లెజిస్లేటర్లకు పెన్షన్ చెల్లించడానికి అవకాశం కల్పించే బిల్లును శాసన అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించినట్టు తిరువేంద్రం వార్త.

హైదరాబాదు, విశాఖలలో సూపర్‌బజార్లకు సరకు సరఫరా

ప్రాంతీయ సరఫరా కేంద్రాల ద్వారా జరపనున్నట్టు అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 20—హైదరాబాద్, విశాఖపట్నం జిల్లాలలోని అన్ని సూపర్ బజార్లకు ఇక్కడ ప్రాంతీయ సరఫరా కేంద్రాలనుంచి సరకులు సమకూరుస్తారు. ఈ ప్రాంతీయ కేంద్రాలను హైదరాబాదు, విశాఖపట్నంలో ఏర్పాటుచేస్తారు. ప్రస్తుతం ఈ జిల్లాలలోని సూపర్‌బజార్లలో తమకు అవసరమైన సరకులను సరఫరా కొనుగోలు చేస్తున్నాయి.

సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ టి. లక్ష్మిరెడ్డి ఈ ఏర్పాటును గురించి నిన్న ఇక్కడి పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు. ఇందువల్ల మధ్య దళారీల జోక్యాన్ని అరికట్టవచ్చునని అంతేగాక చౌక ధరలకు నాణ్యమైన సరకులు సరఫరా చేసుకోవడానికి వీలవుతుందని ఆయన అన్నారు.

ప్రయోగాత్మక ప్రాతిపదికపై నెల రోజుల లోపున ఈ పద్ధతి అమలుపరచడం ప్రారంభిస్తారు. హైదరాబాద్‌లోని సూపర్ బజార్లకు నెలకు 30 లక్షల రూపాయలు విశాఖపట్నం సూపర్ బజార్లకు 25లక్షల రూపాయల మేరకు సరకులు సరఫరా చేయడం జరుగుతుందని శ్రీ లక్ష్మిరెడ్డి తెలియజేశారు.

ప్రాంతంతో సహా హైదరాబాద్ జిల్లాలో 44 విశాఖపట్నం జిల్లాలో 47 సూపర్ బజార్లు ఉన్నాయి

జనసమాగాలలోని అన్నిసూపర్ బజార్లకు తమకు కావలసిన సరకులకు సంబంధించిన "ఇండెంట్"ను వినియోగదారు కేంద్ర సహకార సమ్మేళనాలకు పంపిస్తాయి.

రాష్ట్రంలో 945 కేంద్రాలలో బ్యాంకుల ఆవశ్యకత

—ప్రభుత్వ సర్వేలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 19— ప్రాథమిక ప్రాతిపదికపై బ్యాంకింగ్ సౌకర్యాలు ఏర్పాటుచేయవలసిన కేంద్రాలు రాష్ట్రం మొత్తం మీద 945 వున్నట్టు ప్రభుత్వం జరిపిన సర్వేలో తెలిసిందని మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు తెలియజేశారు. వీటిలో కొన్ని బ్రాంచ్ ప్రధాన కేంద్రాలుకూడా ఆయన చెప్పారు.

ఇక్కడి బ్యాంకు స్ట్రీట్‌లో ఇండియన్ బ్యాంకుకి నూతన ఆవరణలో ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ రెడ్డి, ప్రభుత్వం జరిపిన ఈ సర్వేను అవకాశంగా తీసుకోవడంకోసం రాష్ట్రప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు ఇతర ప్రముఖ బ్యాంకులతో సర్వులు జరుపుతున్నదని కనిపెం అయినవి ప్రణాళికాప్రాంతాలలో అటువంటి ప్రాంతాలలో బ్యాంకులు తమ శాఖలు ఏర్పాటు చేయాలని అన్నారు

కృష్ణా జిల్లాలో ప్రముఖ బ్యాంకింగ్ ఇండియన్ బ్యాంకు నిర్వహిస్తున్న వాతను మంత్రి ప్రస్తావిస్తూ ఆ జిల్లాలో కూడా ఆరు బ్రాంచ్ సేవా కేంద్రాలలోను 80 శాతం కేంద్రాలలోను బ్యాంకింగ్ సౌకర్యాలు కల్పించవలసి వుందని తెలిపారు

మరిన్ని శాఖలను ప్రారంభించే విషయం ఇండియన్ బ్యాంకు పరిశీలించాలని శ్రీ రంగారెడ్డి విజ్ఞప్తిచేశారు

సాంఘిక రంగంలో బ్యాంకుల పాత్రను ఆయన ప్రస్తావిస్తూ "బ్యాంకింగ్ పరిశ్రమ నుంచి పరపతి అనేది అవసరం పేదలకాన్ని త్వరగా విస్మరించడానికి అశక్తివంతమైన సాధనంగా కృషిచేయాలి" అని అన్నారు

జాతీ గ్రామీణ పరిశ్రమల సంఘం చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

ఇండియన్ బ్యాంకుచైర్మన్ శ్రీ లక్ష్మీనారాయణ్ ఆర్థిక మంత్రి శ్రీ కె. కె. రెడ్డికి స్వాగతం చెప్పారు.

జిల్లా కలెక్టర్ వివరణ

(1వ పేజీ తరువాయి)

పల్లె నెలూరు-కావలి మధ్య జాతీయ రహదారి దిగ్బంధనం అయిన అన్నారు

నెలూరు ఎజెన్సీలో పలువు ప్రాంతాలనుంచి ప్రజలను తరలించడంలో రిజర్వు పోలీసులు రాయుధ పోలీసులు తొడ్పడుతున్నారని, ఈ కార్యక్రమాలను పోలీసు యూనిట్ పెంచడంతో పర్యవేక్షణలో జరుగుతున్నాయని శ్రీ అప్పునాయుడు వివరించారు

గుండ్లు పూడ్చడానికి తీసుకొనవలసిన చర్యలగురించి జిల్లా కలెక్టరు శ్రీ సి. అప్పునాయుడు, రోడు భవనాలశాఖ ఇంజినీరు ఉద్యోగులతో చర్చలు జరిపారు

సహాయక చర్యలు

కోడలో వరదబాధితులకు సహాయాలకి శ్రీ ఎన్. వెంకటేశ్వరరెడ్డి బ్యాలుగైకొంటున్నారు వారికి ఆహారం తయారు చేసి వారికి అందజేస్తున్నారు.

వాకాడులో వరద బాధితులకు వారు మెట్టు పట్టులు శ్రీ ఎన్ జనార్దనరెడ్డి భోజనపు ఏర్పాట్లు చేశారు

శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రకటన

స్వర్ణముఖి నది వరదలవల్ల సంగమ వాలెం పలమేరు బారిరెడ్డివాలెం తదితర గ్రామాలు బాగా దెబ్బతిన్నట్లు కోట ఎం. ఎల్ ఏ శ్రీ పరిపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.

స్వర్ణముఖి ఉపనది మామిడి కాల్వకు అడ్డుచౌక గండు పడినాయని కాదుగొండ గ్రామంలో పెద్ద ఇసుక కూలిపోయాయని. వంకితాక మొంగనూరు గ్రామంలో చెరువులకు గండ్లు పడినాయని ఇక్కడ వార్తలు చేరాయి.

ఇండోనేసియాలోని సుమిత్రాలో పెట్రోల్ నిక్షేపాల లభ్యం

జకార్తా అక్టోబరు 20 —సుమత్రాలో పెట్రోల్ నిక్షేపాలు బయల్పడినట్లు పెరా మినా ఆయిల్ కార్పొరేషన్ పత్రికా ప్రకటించింది.

352 మీటర్ల లోతులో రోజుకు 960 బారెల్స్ పెట్రోలు లభిస్తున్నట్టు ప్రకటనలో తెలిపారు.

కర్ణాటక రోడ్ రవాణా సంస్థకు రోజుకు 2లక్షల రూపాయల మేరకు చోరీ

బెంగుళూరు అక్టోబరు 19— కర్ణాటక ప్రభుత్వ రోడ్ రవాణా సంస్థలో రోజుకు ఒక కొత్త బస్ దొంగతనం జరుగుతున్నది. ఇదివిడాకి వింతగానే వుంటుంది. అయితే ఇదివిషయాన్ని సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం. లింగయ్య చెబుతున్నారు.

నేడుఆయన పత్రికలవారితో మాట్లాడుతూ తమ సంస్థలో రోజుకు రెండు లక్షల రూపాయల దొంగతనం జరుగుతున్నదని చెప్పారు ఈ దొంగతనాలను నివారించగల్గితే తమ సంస్థకుగల బస్‌ల సంఖ్యను రోజుకు ఒకటిచొప్పున పెంచవచ్చునని ఆయన అన్నారు.

ఒక కొత్త బస్ నిర్మాణానికి 1.54 లక్షల రూపాయలు ఖర్చవుతుందట.

యూజమాన్యంలో కార్మికులకు స్థానం కల్పించే పథకాలు

ప్రభుత్వం పరిశీలించగలదని మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 19— యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యానికి సంబంధించి పరిశ్రమసంస్థ కార్మికసంఘాలు ఏవైనా పథకాలు రూపొందిస్తే వాటిని ప్రభుత్వం పరిశీలిస్తుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఇటీవల ప్రభుత్వం తలపెట్టిన రాజ్యాంగ సవరణలలో యాజమాన్యాలలో కార్మికుల భాగస్వామ్యం కూడా ఒక అంశమని ఆయన వెల్లడించారు.

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ రఘునాథరెడ్డి ప్రసంగిస్తూ ఈ విషయం తెలియజేశారు

జీవితబీమా, సాధారణ బ్యాంకులవంటి ఆర్థిక సంస్థలలో ఎలా బ్యాంకింగ్ వ్యవస్థలోకూడా దోపిడీలు తప్పనిసరుగా జరిగిందని, ఈ విధంగా చేయడం బ్యాంకు సిబ్బందిని కార్మికవర్గంనుంచి వేరుచేయడం కాదని ఆయన అన్నారు.

ప్రస్తుతానికి బ్యాంకు ఉద్యోగులకు చెల్లిస్తున్న ఎక్స్ గ్రేషియాను దయాభిక్షగా భావించరాదని అధికారి సేవకు గుర్తింపుగా ఇస్తున్న బహుమానంగా భావించాలనియన వివరించారు.

వచ్చే నెలలో జరుగనున్న "నేషనల్ కమిటీ ఆఫ్ బ్యాంకింగ్ ఇండస్ట్రీస్" సమావేశంలో బ్యాంకు ఉద్యోగులకు సంబంధించిన అన్ని అంశాలు చర్చకు వస్తాయని శ్రీ రెడ్డి చెప్పారు.

కొందర రాష్ట్ర బ్యాంకు ఉద్యోగుల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. జె. దీక్షిత్ స్వాగతం చెప్పారు.

ఐ. ఎన్. టి. యు. సి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి అధిక బ్రాంచ్ సేవ్ బ్యాంకింగ్ ఆఫీసర్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కోటయ్య కూడా ప్రసంగించారు

శ్రీ ఎ. శ్రీనివాసాచారి వందన సమర్పణ చేశారు.

విజయవాడలో మోటారు విడిభాగాల పరిశ్రమ ఏర్పాటు

సన్మాన సభలో శ్రీ నక్కా సూర్యనారాయణమూర్తి సలహా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ అక్టోబరు 19— ఇటీవల జవహర్‌లాల్ పాండేకి విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ బిరుదు పొందిన శ్రీ నక్కా సూర్యనారాయణమూర్తిని ఆంధ్ర మోటారు మర్చంట్స్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు.

హోటల్ మనలో నేటి సాయంత్రం జరిగిన సన్మాన సభకు శ్రీ గారపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

మోటారు మెకానిక్‌గా జీవితం ప్రారంభించి ఎదుదలతో, స్వయంశక్తితో, శ్రమించి ప్రఖ్యాతుడైన సంస్థగా శ్రీ రామదాసు మోటారు సంస్థను యాపించిన శ్రీ సూర్యనారాయణమూర్తి గుణగణాలను సభలో వక్తలు ప్రస్తావించారు. శ్రీయుతులు సంగిరెడ్డి, ఆంధ్రజ్యోతి విజయవాడ బ్యూరో చీఫ్ ఎన్. వెంకటేశ్వరరావు, డి. రామచంద్రరావు, ఏ. కేశవరావు, బి. కె. రావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ సూర్యనారాయణమూర్తి కృతజ్ఞతలు తెలుపుతూ, ఏ రంగంలోనైనా సన్మానం పొందడానికి విజ్ఞులయితే కష్టించి పని చేయడం అవసరమన్నారు. ఆటగురు కార్మికులలో ప్రారంభమైన తన పర్యటనను ఈనాడు రెండు వేలమంది ఉద్యోగులతో కూడిన పెద్ద పరిశ్రమగా అభివృద్ధి చెందించిన ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.

ఉత్పత్తిదారులు నాణ్యత పట్ల శ్రద్ధ చూపాలని తమ విడిభాగాల నాణ్యాన్ని నిరంతరం అభివృద్ధి చేయడానికే ప్రయత్నిస్తున్నామని శ్రీ సూర్యనారాయణ మూర్తి అన్నారు

విజయవాడలో మరమ్మతులుచేసే పెడ్‌లు ఎక్కువ కనిపిస్తున్నాయని ఆయన అంటూ దేశంలో పెద్ద ఆటోమొబైల్ కేంద్రాలలో ఒకటైన ఈ పట్టణంలో విడిభాగాల తయారీకి పరిశ్రమ స్థాపించవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

మోటారు విడిభాగాల పరిశ్రమలు అందరు కలిసి ఇటువంటి పరిశ్రమ వెలకొల్పాలని ఆయన సూచించారు.

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తి కొత్త ముఖ్య అతిథిని పరిచయంచేశారు శ్రీ టి. వి. కృష్ణారావు సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ కృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు.

విశ్వనాథ స్మృతి చిహ్నంగా విజయవాడలో విద్యాపీఠం

శ్రీ పి.వి. అధ్యక్షుడుగా స్మారకసంఘంఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 19— కీర్తిశేషులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గ్రంథాలను అప్పటికి ముద్రించడానికి స్మారక చిహ్నంగా ఒక విద్యాపీఠాన్ని ఏర్పాటుచేయడానికి ఒక స్మారక సంఘాన్ని ఏర్పాటుచేస్తూ నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన సంఘం సభలో తీర్మానించారు.

శ్రీ విశ్వనాథ "వేయి పడగలు" గ్రంథాన్ని హిందీలోకి అనువదించిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ సంఘానికి అధ్యక్షుడుగా వుంటారు శ్రీ విశ్వనాథ గ్రంథాలను ముద్రించడం పరిశోధన వ్యవసాయానికి నిలయంగా ఒక విద్యాపీఠాన్ని ఏర్పాటుచేయడం శ్రీ విశ్వనాథ ప్రధాన వుద్దేశాలు. వాత్రప్రతులు ఇతర పరికరాలతో ఒక ప్రదర్శనను ఏర్పాటుచేయడం గ్రంథాన్ని ప్రచురించడం వంటి పరిశోధన కార్యక్రమాలకు క్రియారూపం ఇవ్వడం ఈ సంఘం బాధ్యత.

శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతన మొదటి అపోసియేషన్ హాలులో నేటి సాయంత్రం జరిగిన సంఘం సభలో విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఈ మేరకు ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది. మరొక తీర్మానంలో కవి సమ్రాట్ మృతికి సమావేశం సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపింది.

శ్రీ పి. వి. నరసింహారావు సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీ విశ్వనాథ మరణంతో ప్రపంచ సాహిత్యంలోనే వైశిష్ట్యం కలిగిపోయిందన్నారు శ్రీ విశ్వనాథ అభివృద్ధి పరిశోధకుడు అవడాన్ని ఆయన తప్పనిసరించారు

రాజ్యాధికారంతో భారతీయ సంస్కృతి పట్ల ఏవగింపు కలిగిస్తున్న పరిస్థితులలో సాహిత్యాన్ని సాధనం చేసుకుని దానిని ప్రతిఘటించిన సాంస్కృతికోద్యమ నాయకుడు శ్రీ విశ్వనాథ అని శ్రీ నరసింహారావు తోడ్పడ అర్పించారు.

విస్తృత ప్రక్రియలలో సంతులనతో కాకుండా గుణాత్మకంగా చూసిన శ్రీ విశ్వనాథలో నాటకకారుడినివాడు ప్రపంచంలోనే కొద్దిమంది వుంటారని ఆయన అన్నారు. సాహిత్య చరిత్రలో విశ్వనాథ యుగాన్ని ఎవరూ విస్మరించజాలరని ఆయన చెప్పారు.

శ్రీ విశ్వనాథ నందిపాలవు సాహిత్యం వృషందాన్ని విమర్శ పూర్వకంగా వివరించారు. ఆయన ఏదనలో శాశ్వత విలువలు కలిగినవే ఎక్కువ వున్నాయని శ్రీ నరసింహారావు ఉద్ఘాటించారు. అయితే దశాబ్దాల క్రితం వ్రాసిన ఆయన గ్రంథాలలోని పాత్రలు ఈనాటి సమాజంలో మనకు కనిపిస్తున్నాయని. అందువల్ల ఆయన ముందుచూపు కలిగిన కవి అని అన్నారు.

శ్రీ విశ్వనాథ వ్యక్తిత్వం ఒక బాపలో. ఒక రాష్ట్రంలో ఇమిడేదికాదని శ్రీ నరసింహారావు అంటూ ఆయన గ్రంథాలను కన్నడం బెంగాలీ వంటి ఇతర భారతీయ భాషలలోకి అనువదించడానికి ప్రయత్నం జరగాలని విజ్ఞప్తి చేశారు.

భారతీయ సంస్కృతిలోని శాశ్వత విలువలను సాహిత్యంద్వారా తెలిపిన శ్రీ విశ్వనాథ గ్రంథాలను వ్యాప్తిలోకి తేవడానికి ప్రయత్నం దోహదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

జీవించి వుంతకాలం ఎదురులేని మనిషిగా బ్రతికారు. పొగరుతో కూడిన కాఠిన్యం ఆయనలో కనిపించేదని శ్రీ విశ్వనాథ పూర్ణపురుషుడని శ్రీ నరసింహారావు కొనియాడారు.

విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రసంగిస్తూ సాహిత్యసేవ తోటి మానవులకు సహాయం అన్న రెండు అంశాలు ప్రధానంగా శ్రీ విశ్వనాథ జీవితం గడిచిందన్నారు ఎన్నడు తగ్గని ఎంటి మహాకవులు కోవకు చెందిన శ్రీ విశ్వనాథ సమకాలికులమైనందుకు ధన్యులమైనట్టు భావించాలని ఆయన అన్నారు.

అంతకుముందు సమావేశంలో ప్రసంగించిన వక్తలు భావించినట్టు స్మారక చిహ్నం ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు ఆయన పుస్తకాల ప్రచురణకు సంస్థ ఏర్పడాలని. విశ్వనాథ తెలుగు విద్యాపీఠం ఏర్పాటుకావాలని ఆయన రచయితలు వాత్రప్రతులతో ప్రదర్శన యాపించాలని శ్రీ మండలి సూచించారు.

స్మారక తివాలాబిళ్ళ విడుదల చేయాలన్న సూచనను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్ళగలమని, దానికి ఆమోదం లభించగల విన్న విశ్వాన్ని ఆయన వ్యక్తం చేశారు శ్రీ విశ్వనాథ కవితలను తెలిపే ప్రత్యేక సంచికను వెలువరించాలని. దీని ఎల్లకొంత దీనం కూడా సమకూరే అవకాశం వుంటుందని శ్రీ మండలి సలహా ఇచ్చారు.

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నరసింహశాస్త్రి మాట్లాడుతూ, తరంతు ఇదుగా ఏలాయించుకోగలిగిన ప్రత్యేకత శ్రీ విశ్వనాథకు చెల్లిందన్నారు ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాల విజ్ఞానం విశ్వనాథ సాహిత్యమని ఆయన అభివర్ణించారు

శాసనసభ్యుడు శ్రీ దమ్మాలపాటి రామారావు, మాజీ శాసనసభ్యుడు శ్రీ టి. వి. ఎస్. ఎర్రయతాపు శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరణంశ్రీ), శ్రీ ఏలూరుపాటి అనంతరావు చదలవాడ వెంకటరావు కూడా సంతాప ప్రకటిస్తూ ప్రసంగించారు.

ఆర్.టి.సి.కి రైల్వే శాఖ కంటిబ్యూషన్

కేంద్ర మంత్రి శ్రీ థిల్లాన్ హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 20— రాష్ట్రంలో రోడ్డు రవాణా సంస్థకు రైల్వే శాఖ ఏటా ఇచ్చే కంట్రిబ్యూషన్ తిప్పకుండా ఇవ్వడం జరుగుతుందని కేంద్ర రవాణా మంత్రి శ్రీ థిల్లన్ నేడు హామీనిచ్చారు.

ఆర్థికంగా ఏర్పడిన క్లిష్ట పరిస్థితి కారణంగా రైల్వేశాఖ ఇటీవల ఈ కంట్రిబ్యూషన్‌ను చెల్లించలేకపోయింది.

శ్రీమతిగాంధి విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

జరుగుతూ వుండేదని ఆమె పేర్కొన్నారు.

ఇది దొరణి మారుతూ వుండడం సంతోషదాయకమని. వ్యవసాయ వస్తువులు ఇప్పుడు విస్తృత కార్యక్రమాల ద్వారా వ్యవసాయదారులతో సమిహిత సంబంధాలను ఏర్పరచుకొంటున్నారని శ్రీమతి గాంధి చెప్పారు.

పంజాబ్, హరియానాలలోని ప్రజలలో వ్యవసాయేతర అభివృద్ధి కావలసిన అవసరాన్ని గుర్తించడమే కాకుండా, అట్టి పరిస్థితి ఏర్పడినప్పుడే ప్రజలలో ఒకరికి మరొకరు తోడ్పడగలరని. జాతీయ సమైక్యత కూడా ఎటువంటి భంగానికి గురికాదని శ్రీమతి గాంధి తెలియచేశారు స్థానిక పరిస్థితులకు అనుగుణమైన సాంకేతిక విధానాలను అవలంబించాలని ఆమె సూచించారు.

శ్రీనగర్‌లో గడియారాల ఫ్యాక్టరీ భవనానికి లోపలాయిత్తుమైన నమూనా రూపొందించిన సంఘటనను ఈ సందర్భంలో ఉదహరిస్తూ, ఏళ్ళతరబడి నాట్లు మాసాల వాటు శ్రీనగర్‌లో మంచుకురుస్తుందనే వైపరీత్యాన్ని పరిగణించి పెద్దవాలలోని పరిస్థితులకు అనుగుణంగా వుండే నమూనాను అక్కడి ఫ్యాక్టరీ భవనానికి తయారుచేయడం జరిగిందని ఆమె తెలిపారు.

దేశంలోని ఏదోఒక ప్రాంతాన్ని అభివృద్ధి పరచడంపట్ల శక్తియుక్తులను కేంద్రీకరించడాన్ని వ్యతిరేకిస్తూ అలాంటి విధానం ఇతర ప్రాంతాలకు వ్యాయం చేకూర్చలేదని శ్రీమతి గాంధి తెలిపారు.

శ్రీమతి గాంధి ఒకరోజు పర్యటన నిమిత్తం నేటి ఉదయం ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు. శ్రీమతిగాంధి హెలికాప్టర్ ఇక్కడి పోలీసు లైన్స్ హెలిప్యాడ్‌వద్ద దిగగానే వేలాదిమంది ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

శ్రీమతి గాంధి ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తూ నేటి ఉదయం లక్నోలోని అమౌసీ విమానాశ్రయంలో దిగారు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. డి. తివారీ ప్రభృతులు ఆమెకు స్వాగతం చెప్పారు.

బలహీనవర్గాలకు రక్షణ కల్పించగల విధానాలు

జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలకు కేంద్రమంత్ర

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

చిట్ టెండరు నోటీసు

నెంబరు. 18/76–77 తేదీ: 6–10–76

నీటిపారుదల పెండ్లు ఇమ్మనే కంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనముల శాఖ. నెల్లూరు సర్కిల్, సూపరింటెండింగు ఇంజనీరు వారిచే ఈ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా చూపించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్లు నుండి తేది 28-12-76 మధ్యాహ్నము 3 గంటల వరకు (ఐ యస్ టి) నెల్లూరు వారి కార్యాలయము వద్ద తీసికొనబడును పెండ్లు అదేరోజు మధ్యాహ్నము 3-30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచేగాని, వారి ద్వారా అధికారము పొందిన వారిచేగాని తెరువబడును. ఆలస్యముగా వేసిన టెండర్లు పరిగణింపబడవు

టెండరు షెడ్యూలు కోరువారు తాము ఏయిటి పనులకు సరియగు కానులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనుల శాఖలో రిజిష్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

క్రమ సంఖ్య	పని పేరు	ప్రథమ దరావత్తు సొమ్ము: వలసులేక డిమాండు డ్రాఫ్టుద్వారా	ప్రథమ దరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ ద్వారా అగ్రిమెంటు వ్రాయు సమయమున	షెడ్యూలు అమ్మకపు ధర	షెడ్యూలు అమ్మకపు తేదీ	పనిని పూర్తి చేయు కాలము	పనిని పూర్తి చేయు తేదీ
1	2	3	4	5	6	7	8
1.	తిమ్మసముద్రమునుండి కిమీ 7/2 ఇసుకొలను – కడపకెడుదు రోడ్డు వద్ద కలియు రోడ్డు కి.మీ. 0.00 నుండి 5.76 వరకు కంకరరోడ్డు వేయుట	12,000/- రు.	8,000/- రు.	ఒంగోలు	10-3-00 రు. పై.	12 నెలలు	1 మరియు 11
2.	వాయుడుపేట-రాపూరు రోడ్డు వెంకటగిరి బస్సుషెడ్ వద్దనికి వేయబడిన భాగమునకు రోడ్డు వేయుట	6,600/-	4,400/-	నెల్లూరు	10-3-00	12 నెలలు	1 నుండి 111

టెండరు షెడ్యూలులు కోరువారు టెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు రహదారులు మరియు భవనములు సర్కిలు నెల్లూరు వారికి 9-12-76 తేది సాయంత్రము 5 గంటలలోగా వేరువేరుగా దరఖాస్తులు ఎంపవలయును దరఖాస్తులతో టెండరు షెడ్యూలు తీసిన అరవ కాలములో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదారులు మరియు భవనములు డివిజను వారి పేరిట "882 పి డబ్ల్యు 111 అదర్ రెమెడియల్ వర్క్" పద్ధతుకు ఏ గవర్నమెంటు ట్రెజరీలో నైనా జమ చేసిన చలానా జతచేసి సంబంధపరచవలయును టెండరు షెడ్యూలు తీసిన ఏ వ్యక్తులయందును సొమ్ము ఇవ్వబడదు

పైన ఉదహరించిన ప్రకారము ప్రథమ దరావత్తు సొమ్ము పదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదారులు మరియు భవనములు డివిజనువారి పేరిట "848 సివిల్ డిపాజిట్సు–I రెవిన్యూ డిపాజిట్సు"కు చెల్లించిన చలానాలు పదరు టెండరులో జత పర్చవలయును అ–ప్రథమ దరావత్తు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడని టెండర్లు పరిగణింపబడవు. బ్యాంకు గ్యారంటీ దాఖలా జతపరచేటి పరిస్థితులలో ఆ మొత్తముకూడా చలానాగా కట్టి టెండరుతో జతపర్చవలెను. అదాయపు పన్ను శాఖ వారిచ్చిన పరిశీలనచేసుకోదగిన పూర్తి పన్ను చెల్లించిన దాఖలా పర్టిఫికెటును టెండరుతో జతపర్చవలెను ప్రథమ దరావత్తు సొమ్ము రు 10,000/- మించిన మొత్తమునకు చలానా బదులు బ్యాంకు గ్యారంటీ ఇచ్చుటకు అనుమతింపబడినది.

టెండరు షెడ్యూలులో తేది 10-12-76 నుండి 14-12-76 వరకు పైన ఉదహరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి అమ్మేసు పని చేయు కాలపరిమితులలో పొందవలయును. పోస్టు ద్వారా టెండరు షెడ్యూలులు పంపబడవు టెండరు షెడ్యూలులు సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయము వద్దకు వచ్చి స్వయముగా తీసికొనవలయును.

పదరు సూపరింటెండింగు ఇంజనీరు వారు ఏ టెండరునైనను లేదా మొత్తము టెండర్లనైనను ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కలిగియున్నారు.

జి. ఆల్బర్ట్
సూపరింటెండింగు ఇంజనీరు. ప్రజాపనులు,
రహదారులు మరియు భవనముల శాఖ
నెల్లూరు సర్కిలు. నెల్లూరు.

1656/Advt/76/15 10.76

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల విభాగము: రహదార్లు-భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు-భవనముల శాఖ వారి కార్యాలయము, కర్నూలు.

చిట్ టెండరు నోటీసు

నెంబరు. 15/76–77 తేదీ: 6–10–76

ఈ దిగువ తెలపబడిన పనులకు లంపసమ్ కంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగు ఇంజనీరు రహదార్లు-భవనములశాఖ "బి" క్యాంపు కర్నూలు. వారిచే నీటి పేపిన పెండ్లు ఆంధ్రప్రదేశ్ ప్రజాపనుల శాఖలో. తదనుగుణమయిన తరగతులలో నమోదు చేయించుకొనబడిన కాంట్రాక్టర్లు మరియు పేరుపొందిన శాఖ నుండి. క్రింద 8 వ కాలమునలో తెలపబడిన కంట్రాక్టర్ల నుండి 22-11-76 వ తారీఖున పొయంత్రం గం॥ 3-00ల లోపువరకు (హిందూ దేశ కాలమానము ప్రకారము) తీసుకొనబడును. అదే రోజున 3.30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచేగాని. లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ప్రథమ దరావత్తు సొమ్ము: వలసులేక డిమాండు డ్రాఫ్టుద్వారా	ప్రథమ దరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ ద్వారా అగ్రిమెంటు వ్రాయు సమయమున	పనిని పూర్తి చేయు కాలము	పనిని పూర్తి చేయు తేదీ
1	2	3	4	5	6
1.	పెరవలి-కేపి – కామారిపల్లి రోడ్డులో కి.మీ. 429 నుండి 486 వరకు గల జామెట్రిక్సును అభివృద్ధి చేయుట	రు. 6,000/-	రు. 4000/-	12 నెలలు	రు. పై 12-12-76
2.	పెరవలి-కేపి – కామారిపల్లి రోడ్డులో కి.మీ. 486 నుండి 444 వరకుగల జామెట్రిక్సును అభివృద్ధి చేయుట	7,500/-	5,000/-	12 నెలలు	డిటో 12-12-76

1. టెండరు షెడ్యూలు కొరకు పంపవలసిన దరఖాస్తులను 6 వ కాలమునలో ఉదహరించిన ఆయా పనులకు సంబంధించిన పేపరు టెండరు షెడ్యూళ్ళకొరకుగాను 5 వ కాలమునలో తెలపబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పేరుపై "882 ప్రజాపనుల రెమిటెన్సు 111 అదర్ రెమిటెన్సు" పద్దులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ట్రెజరీలో జమకట్టి తగిన చలాన వారిదరఖాస్తులతో తప్పక జతపరచవలయును. 6 వ కాలములో తెలపబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరుమీద జమకట్టబడిన క్రాను దిమాండు డ్రాఫ్టులు పోస్టులు అర్హత కూడా టెండరు షెడ్యూలు తీసిన విధిత్తము అంగీకరించబడబడును. "కాల్ దిపాజిట్సు"గాని మరియే ఇతర మైన డిపాజిట్లుగాని అంగీకరించబడవు ఏ పరిస్థితులలోను ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూళ్ళ పైకము వాపసు చేయబడదు.

2 పైనదహరించిన రీతిగా దరఖాస్తులు టెండరు షెడ్యూళ్ళు కొరకుగాను 10-11-76వ తారీఖున పొయంత్రము 5-00 గంటల వరకు స్వీకరింపబడును పైతరువాత వచ్చిన దరఖాస్తులు గమనించబడవు

3. అర్హతగల దరఖాస్తుదారులకు 16-11-76వ తారీఖు నుండి 17-11-76వ తారీఖు వరకు ఆఫీసు పనిచేయు కాలములో టెండరు షెడ్యూలులు ఇవ్వబడును టెండరు షెడ్యూళ్ళు పోసులో ఎట్టి పరిస్థితులలోను పంపబడవు

4. (3)వ కాలములో తెలపబడిన ప్రతిపాదరావత్తు సొమ్ము 848 సివిల్ డిపాజిట్సు–I రెవిన్యూ డిపాజిట్సు"కు ఆయా పనుల కెదురుగా 6 వ కాలములో పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పేరుకు జమకట్టబడియను. క్రాను దిమాండు డ్రాఫ్టులు కూడా అంగీకరించబడును చెక్కులుగాని మరియే ఇతర డ్రాఫ్టులుగాని అంగీకరింపబడవు బ్యాంకు గ్యారంటీ ద్వారా 4వ కాలములో జమ పరచబడినది పొయిన్సు క్రాను దిమాండు డ్రాఫ్టు ద్వారా ప్రతిపాదరావత్తు కట్టినవారికంటే అగ్రిమెంటు వ్రాయు సమయమున జమ పరచబడినట్లు నెక్షిక్ హైవేసు చీఫ్ ఇంజనీరు వారిది ఒక్కసారిగా యాభై వేలు మాహాయిలోటి తదనుగుణ పదునాయములు కలిగియున్నవారు కేవి కాలములో తెలపబడిన దరావత్తు సొమ్ములో 2/3వ వంతు వాపసు.

5. అలస్యముగా కాని. ప్రథమ దరావత్తు లేకుండా కాని పంపబడినదిగా టెండర్లు అర్హతమాత్రం నిరాకరింపబడును.

6 ఏ అవాంతర కారణముల చేతనైనను టెండర్లు స్వీకరించు తేదీకి కార్యాలయము మూసివుండిన యెడల తిరిగి కార్యాలయము పనిచేయు రోజున గరేశం ఎంపబడిన వేళయందు స్వీకరింపబడును

7 సూపరింటెండింగు ఇంజనీరు ప్రజాపనుల రహదార్లు-భవనముల శాఖ. కర్నూలు వారు ఏ టెండరు అంగీకరించు అన్ని టెండర్లను ఏ కారణము సుదహరించకయే నిరాకరించుటకు సర్వాధికారము కలిగియున్నారు.

(సం) సయ్యద్ బాషా మొహిద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు.
(ఆర్ అండ్ బి) కర్నూలు సర్కిలు.
కర్నూలు—2.

1668/Advt/76/15-10-76

క్రీడాభిరామం

ఫుట్‌బాల్ పోటీలు: నాగాల్యాండ్‌పై హైదరాబాద్ గెలుపు

డార్జిలింగ్ అక్టోబరు 20— అఖిల భారత గోర్ఖా బ్రిగేడ్ గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలలో విన్న యిక్కడి హైదరాబాద్ ఆర్మ్డ్ పోలీస్ జట్టును నాగాల్యాండ్ పోలీసు జట్టు రెండవ రౌండ్‌లో 2-0 గోల్స్ తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది.

పంజాబ్ ఎలెవెన్‌పై న్యూజిలెండ్ జట్టు గెలుపు

అయిల్పూర్, అక్టోబరు 20— ఇక్కడి జరుగుతున్న క్రికెట్ పోటీలో విన్న మూడవరోజు ఆట ఆఖరిరోజున న్యూజిలెండ్ జట్టు పంజాబ్ ఎలెవెన్ జట్టును 136 పరుగుల తేడాతో ఓడించింది.

అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీలు

కురుక్షేత్ర, అక్టోబరు 20— ఇక్కడి జరుగుతున్న ఉత్తరమండల, అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ నాలియన్ షిప్ పోటీలలో జలియామిలియా విశ్వవిద్యాలయం జట్టు లక్నో విశ్వవిద్యాలయం జట్టును రెండవరోజున విన్న 49-30 పాయింట్ల తేడాతో ఓడించింది.

ద్వితీయ అఖిలభారత స్త్రీల క్రీడోత్సవాలు

కలకత్తా అక్టోబరు 20— ద్వితీయ అఖిలభారత క్రీడోత్సవాలు వచ్చే వదంబరు 19 నుంచి 28 వరకు దిల్లీలో జరుగుతాయని ఎశ్శమ బెంగాలు అసెంబ్లీ అధ్యక్షులు గౌరవ కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్ మల్లిక్ విన్న యిక్కడి ప్రకటించారు. ప్రథమ క్రీడోత్సవాలు 1976లో అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా దిల్లీలోనే జరిగాయి

స్త్రీల బాస్కెట్‌బాల్ పోటీలు

పిలాంగు అక్టోబరు 20— అక్టోబరు 23వ తేదినుంచి ఉత్తర మండలం అంతర్ విశ్వవిద్యాలయాల స్త్రీల బాస్కెట్‌బాల్ పోటీలు యిక్కడి ప్రారంభమౌతాయి

పాకిస్తాన్‌లో జరిగే హాకీ పోటీలకు భారత జట్టుకు అనుమతి

పూనే, అక్టోబరు 20— వచ్చే వదంబరు 14 నుంచి 28 వ తేదీవరకు పాకిస్తాన్ హాకీ ఫెడరేషను ఏర్పాటు చేసిన జిన్నా మెమోరియల్ హాకీ పోటీలలో పాల్గొనడానికి భారత జట్టుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది ఆ పోటీలు లాహోర్ కరాచీలలో జరుగుతాయి

డి. సి. ఎమ్ ఫుట్‌బాల్ పోటీలు

న్యూఢిల్లీ అక్టోబరు 20 — ఇక్కడి జరుగుతున్న డి. సి. ఎమ్ ఫుట్‌బాల్ పోటీలలో బ్యాంకాక్‌కు చెందిన పోర్ట్ అథారిటీ జట్టు రాజస్థాన్ పోలీసు జట్టును చివరి వార్తలలో 4-0 గోల్స్ తేడాతో ఓడించి సెమీ ఫైనల్స్‌కు చేరుకుంది

ఆకాశవాణి

శుక్రవారం, అక్టోబరు 22

విజయవాడ

మ॥ 12-00 అనువదనీయం - ప్రతికథ రచన: ఎన్నాల సుబ్రహ్మణ్యశర్మ పాటలు: జగన్నాథాచార్యులు శ్రీకాంత్ శర్మ సంగీతం: ఎం. ఎస్ శ్రీరామ్ సమర్పణ: ఎం వి ఎస్ ప్రసాద్. ఎస్ బి శ్రీరాము మూర్తి: 1-00 చిత్రతరంగిణి 1.30 కాంత కరుణాలు-మూవకం. రచన: వి ఎస్ రమణ. పుస్తక సమీక్ష-ఎస్. నాగలక్ష్మి కంకణం - పద్మజా నిర్మల వాక్చిత్రం 6-00 రాత్యాంగ సవరణ అంగంలో పనస్సు నిర్వహణ: ఎస్. వి ఆర్ విఠల్ వ్యాఖ్యాత: జి కామరాజు. వి. బోజారావు జె వి. సుబ్రహ్మణ్యం డి. వి. నాయుడు ఏ ఎల్. ఎస్. ప్రసాద్.

హైదరాబాద్-ఎ

ఉ॥ 4-30 ఎం వి ఎస్ వేణుగానము ఎం వి ఎస్ పొన్నుస్వామి: నాదస్వరం 6-00 దీపావళి పాట 7-30 చిత్రవీణ 8-30 వచన స్వరూపిణి దీక్షితర్ కీర్తనలు ఆధారంగా కూర్చిన సంగీత రూపకం: సమర్పణ: జి కుప్పుస్వామి పాల్గొనువారు: బి ప్రమీల. కె శేషులాయి వాకాల నాని తిడిని కె. రామలక్ష్మి: సు॥ 12-05 వేణు గాయత్రి: వీణ 12-40 బెలంపల్లి సింగరేణి బొగ్గుగనుల కార్మికుల సమర్పించు కదంబ కార్యక్రమం. 1-00 చిత్రవీణ సా॥ 6-35 ఇంటింట దీపావళి కథ రచన: కె. కమలాదేవి 7-15 హాయత్ బిగర్ మెజ్జ వ్యవసాయక్షేత్రం యానకం; సమర్పణ: కె. వి ఎస్ రావు 8-00 మీరు కోరినపాటలు. 8-30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుటుంబనియంత్రణ కార్యక్రమాలు: యానకం 8-45 లలిత సంగీతం: ఎం అన్నపూర్ణ 9-30 సి. జి నిత్యానందం. ఏ జి. సదానందం: గాయకులు.

కడప

ఉ॥ 6-40 సుభాషితాలు: తీరెడ్డి చెన్నారెడ్డి 7-30 డి కె ఎట్టమ్మాళ్: గానం 8 30 ఉత్రమండలి.

ఆగస్టు 15వ తేదీ నాటికి పట్టణాలలో మిగులు భూములు పేదలకు పంపిణీ

—విశాఖ సభలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 20— పట్టణాలలో ఎరిమితి తదుపరి క్రింద మిగులు తేలిన భూమిని వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి మురికివాడలలో ఉన్నవారికి పంపిణీ చేయగలమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న రాత్రి ప్రకటించారు

ఆయన ఇక్కడి ఒక పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ హరిజనులు లేదా ఇతర బలహీన వర్గాల నుంచి ఇళ్ళ స్థలాలను లేదా భూములను కొనుగోలు చేసిన వారిని తీసివేయడానికి ప్రభుత్వం త్వరలో ఒక బిల్లు ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు

హరిజనులకు ఇతర బలహీన వర్గాల వారికి కేటాయించిన భూములను విక్రయ పత్రాలను కొనుగోలు చేస్తున్నట్లు తమకు సిర్యాదులు అందినవని చెప్పి విరోధించడానికి తాము ఒక బిల్లు ప్రవేశపెట్టనున్నామని ఆయన ప్రకటించారు ఒక ఏడాదిలో బలహీనవర్గాలకు చెందిన ప్రతి ఒక్కరికీ నివేశన స్థలం ఇవ్వగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు గత రాత్రి ఇక్కడి ముంసిపల్ స్టేడియంలో పెవిలియన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

క్రీడలకు ఎక్కువ ఖర్చు

మన రాష్ట్రంలో క్రీడల గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ మన బడ్జెట్‌లో క్రీడలకు లోగడ ఏడాదికి పది లక్షలు కేటాయించేవారని అదిప్పుడు 38 లక్షలకు పెంచామని అన్నారు ఈ బడ్జెటును ప్రతి ఏడాది 50 వేలు పెంచాలని సంకల్పించినట్లు ఆయన తెలియజేశారు

మన రాష్ట్రంలో విశాఖపట్నానికి ఒక ప్రాధాన్యతకలదని ఈ నివేదనాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయని ఆయన అన్నారు.

గోదావరి జలాల మళ్ళింపుకు 50 లక్షలు

విశాఖపట్నానికి గోదావరి నదీ జలాల మళ్ళింపుకు సంబంధించిన ప్రాథమిక సర్వేకు 1977 నాటికి నిధుల కాగలదని శ్రీ వెంగళరావు వెల్లడించారు

ఈ సర్వేకు అందగానే దీనికి సంబంధించిన పని ప్రారంభం కాగలదని ఇందుకు ఈవరకే 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ డీన్ వినతిపత్రం

సభా ప్రారంభంలో జాతీయ పత్రికా సమర్పిస్తూ ఆలిండియా రేడియో విశాఖపట్నం కేంద్రం నుంచి "విపంచి" వాణిజ్య ప్రసారాలు ప్రారంభించాలని కోరారు

సభకు జిల్లా కలెక్టరు శ్రీ కె ఎం అహ్మద్ అధ్యక్షత వహించారు. ముఖ్య ఎల్ సెపెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. కె శర్మ మాటాడుతూ గ్యాలరీ పెవిలియన్ నిర్మాణానికి 7.50 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేసినట్లు వెల్లడించారు

సభకు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ రాజం శ్రీరామమూర్తి లఘు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎర్రా నారాయణస్వామి ప్రభృతులు హాజరైనారు.

జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ కె. సత్యరాజు వందన సమర్పణ చేశారు.

తిరుపతి వార్తలు

వెండి, బంగారం ధరలు

తొలాయి అక్టోబరు 20—

బంగారం స్టాండర్డ్	554-00
వెండి	1,162-00

ధాన్యం

విజయవాడ అక్టోబరు 20—

మసూరి క్వింటాలు	98-00
అమ్మకపు	85-00
మసూరి బియ్యం	170-00
అమ్మకపు	153-00

మిర్చి

గుంటూరు క్వింటాలు తేజ

ఒకటవ రకం	600 00
రెండవ రకం	540-00

వెనువెనగమానె

విజయవాడ	860-00
అనంతపురం	850-00
చిత్తూరు	900-00

కోడిగుడ్డు ధరలు

హైదరాబాద్ ఎగ్ ట్రేడర్ అసోసియేషన్ వారి నేటి ధర లివి:

కొనుగోలు ధర	రు 35
చోకు ధర	రు 36
డజ్లర్ ధర	రు 38

కొంతాయిలో నిన్నటి ధర: రు 40 (పోస్టు పెం 19334)

కాకినాడ రేవులో నేడే బ్రేక్‌వాటర్ నిర్మాణానికి శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

కాకినాడ అక్టోబరు 20—కోస్తాఆంధ్ర తీరంలోని చిన్న రేవు అభివృద్ధిలో పురోగతి కాకినాడ రేవు కడప ఆరు మాసాలలో 3 74 961 మెట్రిక్ టన్నుల సరకుల ఎగుమతి దిగుమతులద్వారా కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించింది.

వార్షిక సంవత్సర ప్రణాళికలో ఈ రేవుకు భారత ప్రభుత్వం 152 39 లక్షల రూపాయలను కేటాయించగా ఇప్పటి వరకు ఈ క్రింది కార్యక్రమాలను అమలు చేస్తారు:

1. అనుబంధ కాలువను తొలుచేయడం (అప్రోచ్ ఛానెలను డ్రెడ్జింగ్ చేయడం) 2 రేవుకు సమీపంగా రైల్వే లైను కలపడం 3. నౌకాయాన సహాయ పరికరాల ఏర్పాటు 4 తోడింగ్ చెక్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం 5. "నార్త్ గ్రోయిన్"ను విస్తృత పర్చడం. 6 పడ్డుపాపుకు అదనపు పరికరాల సమీకరణ 7. ఎనిమిది ట్రాన్సిట్ షెడ్లు నిర్మాణం 8. తూర్పు వైపుగా రేవును అభివృద్ధి చేయడం

రేవుప్రాంతంలో భూమి చదునుచేయడం అరీ పి.పి వార్పు గోదివరకు రహదారి విస్తృత పరచడ ఓవరి హెడ్ రిజర్వాయరీ నిర్మాణం రేవు ప్రాంతంలో వీటిపౌకర్యము కల్పించడం రెండు మెకనైజుడు బార్జీలను ప్రవేశ పెట్టడం ద్వారా రవాణా సౌకర్యం సులభతరం చేయడం వంటివి ఈ అభివృద్ధి కార్యక్రమాలలోకి వస్తాయి

పైన పేర్కొన్న అన్ని సౌకర్యాలవల్ల కాకినాడ రేవు నుంచి, ఓడలు ఆగ్నేయదేశం వరకు గల దూరాన్ని 8 కిలోమీటర్ల నుంచి 5 కిలోమీటర్లకు తగ్గించాయి ఈ దూరాన్ని ఇంకా తగ్గించడానికి ఉద్దేశించబడిన "బ్రేక్ వాటర్" నిర్మాణం "బ్రేక్ వాటర్" అంటే సముద్రంలో "అడ్డుగోడ" నిర్మించడం పన్నుపూట

వాకలపూడి లైటుహౌస్‌కు చేరువగా కాకినాడ రేవుకు 1.4 కిలోమీటరు దూరంలో కాకినాడ రేవుకు 1.4 కిలోమీటరు దూరంలో ప్రయోజనాల గురించి అమలు తెలియాలి.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు గత రాత్రి ఇక్కడి ముంసిపల్ స్టేడియంలో పెవిలియన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

క్రీడలకు ఎక్కువ ఖర్చు

మన రాష్ట్రంలో క్రీడల గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ మన బడ్జెట్‌లో క్రీడలకు లోగడ ఏడాదికి పది లక్షలు కేటాయించేవారని అదిప్పుడు 38 లక్షలకు పెంచామని అన్నారు ఈ బడ్జెటును ప్రతి ఏడాది 50 వేలు పెంచాలని సంకల్పించినట్లు ఆయన తెలియజేశారు

మన రాష్ట్రంలో విశాఖపట్నానికి ఒక ప్రాధాన్యతకలదని ఈ నివేదనాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయని ఆయన అన్నారు.

గోదావరి జలాల మళ్ళింపుకు 50 లక్షలు

విశాఖపట్నానికి గోదావరి నదీ జలాల మళ్ళింపుకు సంబంధించిన ప్రాథమిక సర్వేకు 1977 నాటికి నిధుల కాగలదని శ్రీ వెంగళరావు వెల్లడించారు

ఆంధ్రయూనివర్శిటీలో సముద్ర శాస్త్ర శాఖ

ముఖ్యమంత్రిచే ప్రారంభం

విశాఖపట్నం అక్టోబరు 20— రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ జలగం వెంగళరావు గత రాత్రి ఇక్కడి ఆంధ్రయూనివర్శిటీలో సముద్ర (జీవ) శాస్త్రశాఖ ప్రారంభోత్సవం చేసి దేశంలో ఏర్పాటయ్యే ఈ మాదిరి యూనివర్శిటీలలో ఇది మొదటిది కాగలదు అని అన్నారు.

సముద్ర శాస్త్రములలో తిన్నవాసవలసిన అంతరి క్రమశిక్షణ పరిజ్ఞానాన్ని పెంపొందించడమే ఈ శాఖ లక్ష్యం యూనివర్శిటి గ్రాంట్ల కమిషన్ మంజూరు చేసిన 6.5 లక్షల గ్రాంటుతో ప్రారంభించిన ఈ శాఖ రెండేళ్ళ ఎం జి కోర్సును ఏర్పాటు చేయడంతో వాటు పరిశోధనకూడా అవకాశం కల్పిస్తుంది

యూనివర్శిటీలో కొత్తగా ఏర్పాటైన ఈ శాఖకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందేటట్లు చూస్తానని శ్రీ వెంగళరావు హామీ ఇచ్చారు

పరిశోధన కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా ఆంధ్రయూనివర్శిటి వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎం. ఆర్ అప్పారావు యూనివర్శిటి సముద్రశాఖను కోరారు. దీనివల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆయన తెలియాలి.

ప్రొసీడింగ్స్ ఆఫ్ ది కమిషనర్: ఎండోమెంట్స్ డిపార్టుమెంట్, హైదరాబాద్

Present: శ్రీ కె. పురుషోత్తంనాయుడు
I. A. S. కమిషనర్

అనంతపురం పట్టణంలోని శ్రీ విరూపాక్షేశ్వరస్వామి దేవాలయము-భూమి బహిరంగ వేలములో అమ్మకపు విషయంలో-అప్పీలు తారీకియందినది.

Read: 1. Rc No 7692/75 A4 Dt 12-5-76 అసిస్టెంట్ కమిషనరు ఎండోమెంట్స్ డిపార్టుమెంటు అనంతపురం వారిమెమో

2. ఈ ఆఫీసు Rc No C1/27952/76-3 dt 19-7-76

3. Dr No. 82/76 dt 12-8-76 మేనేజరు గ్రూప్ దేవాలయములో అనంతపురం వారి మెమో

D. Dis No C1/27952/76-6 dt 11-10-76

అనంతపురం పట్టణంలోని శ్రీ విరూపాక్షేశ్వరస్వామి దేవాలయమునకు చెందిన S No. 2096వ 2 06 సెంటు(మాగాణి)పై కాళ్ళంగల బాయిని బహిరంగ వేలములో అమ్ముటవలన దేవాలయమునకు లాభదాయకమని అట్లు అమ్ముట అవసరమని అసిస్టెంటుకమిషనరు ఎండోమెంట్స్ డిపార్టుమెంటు అనంతపురంవారు తమ ప్రతిపాదన పైన పేర్కొన్న నెం. 1 తమ ఉత్తరంలో పేర్కొని వున్నారు.

బహిరంగ వేలములో అమ్ముట అవసరమయిన సంస్థకు లాభదాయకమనియు అసిస్టెంటు కమిషనర్ రికమెండ్ చేసి వున్నారు

అసిస్టెంట్ కమిషనరు, ఎండోమెంట్స్ డిపార్టుమెంట్స్ అనంతపురంవారి నివేదిక అధారంగా ఎ. పి. ఎ & హెచ్ ఆర్ ఐ & ఎండోమెంట్సు యాక్టు 1 of 1966 యొక్క 74 సెక్షన్ క్రింద కోరబడినట్లు అభ్యంతరము మరియు సలహాలను కోరుతూ నోటిసు ఒకటి జారీ చేయబడినది ఎటి అభిప్రాయము గాని సలహాగా రాలేదు

అందుచేత అనంతపురం పట్టణంలో S No 2096 వున్న ఎ. 2.06 సెంట్ల భూమి నిబంధనల మేరకు అత్యధిక ధరకు గానించి బహిరంగ వేలములో అమ్ముటకు దేవాలయముయొక్క మేనేజరు ఇందుమూలముగా అనుమతి ఇవ్వబడినది.

(కమిషనర్ వారి ఉత్తర్వులతో)
(సం) జి. టి. నాయుడు
ఏ ఎ (జి) టు కమిషనర్.



మా – రిఫండబుల్
వేంకటేశ్వర గ్రూపు లో
చేరవలసిందిగా మిమ్ము ఆహ్వానిస్తున్నాం
పూర్తిగా బ్యాంక్‌చే గ్యారంటీ చేయబడింది.

మా రిఫండబుల్
వేంకటేశ్వర గ్రూపులో
మీ పేరు రిజిష్టరుచేసుకోండి

మీరు చేయవలసినది: మొదటి నెల రు. 25/-లు, ఆ తర్వాత 24 నెలలు నెలకు రు. 21/- చొప్పున 22 వ నెల రు 10/- లు చెల్లించండి

22 నెలల తర్వాత మీరు ఏమీ చెల్లించవలసిన అవసరం లేదు అయితే మొదటి నెల నుండి 50 నెలల వరకు మీరు గెలుపొందే అవకాశాలు కలిగివుంటాయి.

నిత్యమూ సాధారణంగా ప్రతి నెల చివరి ఆదివారం డ్రా జరుగుతుంది

ఈ మెగా ప్రపంచంలోనికి తీసుకువచ్చారు ఆమెకు మంచి భవిష్యత్తును మీరు ఏర్పరచండి.

మీరు గెలుపొందవచ్చు
లేదా గెలుపొందకపోవచ్చు
అయితే మీరు
గెలుపొందగలరు !!

స్కీము చివరి వరకు ఏ బహుమతి గెలుపొందనిభ్యుడు వారు చెల్లించిన సొమ్ము మరియు అపైన రు200/-లు స్పెషల్ బోనసుగా పొందగలరు.

బహుమతులు:

మొదటి నెల నుంచి 50 నెలలవరకు దిగువ విధంగా	41,000 మరియు
అపైన బహుమతులు పొందగలరు.	
	1,00,000
	50,000
	25,000
	18,000
	5,000
	3,500
	2,500
	1,000

మరియు అనేకమైన ఇతర బహుమతులు

త్వరపడండి–నేడే చేరండి–నమోదు అయ్యేందుకు పరిమిత సభ్యత్వం.

నేడే రు. 25/- లు మీ సమీప బ్రాంచిలో లేదా –ఆంధ్రా బ్యాంక్ ఏ బ్రాంచీలోనైనా చెల్లించండి. లేదా మీ ఏజెంటును సంప్రతించండి.

గుజరాత్ సేవింగ్స్
బీసెంట్ రోడ్డు, గాంధీనగరం,
కోటావారి బిల్డింగ్స్, విజయవాడ-3

ఆంధ్

విదేశ పర్యటన

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్, హైదరాబాద్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ టి.రామసుబ్బారెడ్డి బి.ఎ; బి.ఎల్, గారు 19-10-76 నుండి 45 రోజులు విదేశ పర్యటనకై ఇండియా నుండి బయలుదేరి వెళ్ళిన సందర్భముగా మా శుభాకాంక్షలు.

జె. వీరభద్రరావు, సర్పంచ్
డొంకరాయి, పశ్చిమ గోదావరి జిల్లా.

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి భార్య
శ్రీమతి బుల్లెమ్మ గారు

మమ్ములను తిరిగి దుఃఖమునముంచి 10-10-1976 శుక్రవారం నాడు ఉ॥ 4-30 గంటలకు పరమపదించినారు పెద్దకర్మ 25-10-1976 సోమవారంనాడు గుంటూరు శుక్రవారపేటలో మా స్వగృహమున జరుపబడును.

కల్లూరి చంద్రమౌళి (భర్త)
గోపాలస్వామి (కుమారుడు)
రాజ్యలక్ష్మి (కోడలు)

గుంటూరు జిల్లా చిలకలూరిపేట కందిమళ్ళ రాఘవయ్య & కంపెనీ, పార్టనర్
శ్రీ కందిమళ్ళ ఆదినారాయణ

మమ్ములను తిరిగి దుఃఖమునముంచి తి. 11-10-76 రాత్రి 1-00 గంటలకు బొంబాయిలో జరిగిన ఘోర విమానప్రమాదములో పరమపదించినారు. అంత్యక్రియలు 25-10-76 సోమవారంనాడు చిలకలూరిపేటలో మా స్వగృహమున జరుపబడును

కందిమళ్ళ రాఘవయ్య (తండ్రి), కందిమళ్ళ లక్ష్మీ నరసమ్మ (తల్లి), కందిమళ్ళ భారతీదేవి (భార్య)

ప్రత్తి మిరప పండించు రైతు సోదరులారా!

వర్షాలులేక మీ పంటలు మాడిపోవుచున్నవా?

ఇప్పటికైనను మించిపోయింది లేదు మీ పంటలకు మిక్ నెల్ప్‌ను స్ప్రే చేసి తిరిగి మీ పూర్తి పంటను పొందండి. ప్రతి 15 రోజులకు 0.5% మిక్ నెల్ప్ ద్రావకమును స్ప్రే చేయండి.

ప్రత్తి పంటకు: ½ కేజి మిక్ నెల్ప్ 16; 1 కేజి మెగ్నీషియం సల్ఫేటు; 1 కేజి యూరియాలను స్ప్రే చేయండి.

మిరప పంటకు: ½ కేజి మిక్ నెల్ప్-24; 1 కేజి మెగ్నీషియం సల్ఫేటు; 1 కేజి యూరియాలను స్ప్రే చేయండి.

మిక్ నెల్ప్ మార్కెటులో దొరుకు అత్యుత్తమైన సూక్ష్మ పోషక పదార్థ ఎరువు.

సలహాలకు వ్రాయండి:

మైక్రో ఫర్టిలైజర్స్ అండ్ ఎల్లైడ్ ఏజెన్సీస్
నారాయణగూడ-హైదరాబాద్-29
ఫోను: 53596

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక చదవండి

రాజ్యాంగ సవరణ బిల్లుపై ఢిల్లీగోష్ఠిలో భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 20— రాజ్యాంగానికి తలపెట్టిన 44వ సవరణ బిల్లుపై యిక్కడి ఇండియన్ బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గోష్ఠిలో ప్రసంగించినవారు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు.

అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ దప్తారీ గోష్ఠికి అధ్యక్షత వహించారు. గోష్ఠిలో ప్రముఖన్యాయవాదులు ఎస్. ఎస్ వారియర్, సోమనాథ్ చటర్జీ, ఎం. సి. భండారే, సర్దూ ప్రసాద్, డి. పి. సింగ్, గోవింద ముఖర్జీలు పాల్గొన్నారు.

శ్రీ వారియర్ మాటాడుతూ, ప్రస్తుతం సమర్పించిన 226 నిబంధనసవరణ, అన్యాయం జరిగినప్పుడు తగిన న్యాయం కలిగించే అధికారం కోర్టులకు లేకుండా పోతేనన్నారు. అందువల్ల కోర్టుల అధికారాలు తగ్గాయని తాను భావించడం లేదన్నారు.

ట్రిబ్యునల్స్‌కు అధ్యక్షులను నియమించే పద్ధతి, హైకోర్టుల అక్రమాయిషీ ఎరిగిన సంబంధించి రెండు సవరణలను ఆయన సూచించారు.

మార్క్సిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ సోమనాథ్ చటర్జీ మాట్లాడుతూ ఆ సవరణ బిల్లువల్ల, పౌమ్య ప్రజల హక్కులకు భంగం కలుగవచ్చునన్న సందేహాన్ని వెలిబుచ్చారు.

44వ సవరణ బిల్లును శ్రీ ఎం.సి. భండారే సమర్థించారు. అయితే, 227వ నిబంధనను సవరించవలసిన అవసరం లేదన్నారు.

శ్రీ సర్దూ ప్రసాద్ ప్రసంగిస్తూ 226 నిబంధన సవరణను సమర్థించారు. ట్రిబ్యునల్స్ న్యాయమూర్తులను నియమించడానికి ఇండిపెండెంటుసభ్యులతో పెంపన్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అవసరమైతే దేశంలో ఒక ప్రాంతంలో అత్యయిక పరిస్థితి ప్రకటనను వీటు కల్పించే నిబంధనను ఆయన సమర్థించారు.

పార్లమెంటు కోర్కెను బిల్లు ప్రతిబింబిస్తున్నదని కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ డి పి సింగ్ అన్నారు

మహారాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమర్థన

బొంబాయి అక్టోబర్ 20— ప్రస్తుత పార్లమెంటు ముందున్న 44వ సవరణ బిలును సమర్థిస్తూ మహారాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఒక తీర్మానాన్ని నిన్న ఆమోదించింది ఆ బిల్లు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తిరిగిదిద్దుతున్నదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. ఆ సమావేశాన్ని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేశాయి ఏ ఏ సి అధ్యక్షులు శ్రీ ఏ కె సావంత్ అధ్యక్షత వహించారు

పశ్చిమ బెంగాల్ పి. సి. సి. సమర్థన

కలకత్తా అక్టోబరు 20 — 44వ రాజ్యాంగ సవరణ బిలును పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమ్మతి హృదయపూర్వకంగా సమర్థిస్తూ తీర్మానించాయి

గుజరాత్ పి. సి. సి. మద్దతు

అహమ్మదాబాద్ అక్టోబర్ 20 — 44వ సవరణ బిల్లువల్ల దేశంలో సామాజిక ఆర్థికమార్పులు తీసుకురావడానికి మార్గం ఏర్పడుతుందని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ స్వల్పకాల సమావేశం ఆమోదించిన తీర్మానంలో తెలియజేశారు.

రాజధానిలో "కట్నంలేని పెళ్ళి వేదిక" ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 20— ఈనాడు అందరినీ వేధిస్తున్న వరకట్నం సమస్యను పరిష్కరించే లక్ష్యంతో "కట్నం లేని పెళ్ళికి వేదిక" అనే సంస్థ హైదరాబాద్‌లో ఏర్పాటయింది

కట్నం ఇవ్వకుండా తీసుకోకుండా పెళ్ళి చేసుకోవదలచినవారు తమ పేరు, అడ్రసు, వయస్సు, చదువు, ఉద్యోగం, తెలిసిన భాషలు; అతిరుచులు, ఎలాంటి భార్య లేదా భర్త కావాలని కోరుకొంటున్నారు; అనే వివరాలతో పాటు ఫొటో కూడా కార్యదర్శి కట్నం లేని పెళ్ళి వేదిక "సి 156 సుల్క్ పేట కాలనీ, ఓల్డ్ సిటీ హైదరాబాద్ 500036"కు పంపించాలి. ఆ సంస్థ కార్యదర్శి శ్రీ వి మధుసూదనరావు వేసి చేసిన పత్రికా ప్రకటనలో ఈ వివరాలు వున్నాయి.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో ఉత్పత్తి 68 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ అక్టోబరు 20— ప్రభుత్వ రంగంలోని వ్యవసాయక్షేత్రాల సంస్థ క్షేత్రాల నిర్వహణలో 1975-76 సంవత్సరంలో చెప్పుకోదగిన పురోగతి సాధించినట్లు ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ డి. పి. సింగ్ విన్న యిక్కడ చెప్పారు

ఈ సంవత్సరంలో లాభదాయకమైన దశలో అభివృద్ధిచెందడానికి సిద్ధంగా వుందని ఆయన అన్నారు.

ఇక్కడి వార్తికా గోష్ఠిలో మాట్లాడుతూ, దేశంలోని వివిధ ప్రాంతాలలో 12 వ్యవసాయ క్షేత్రాలను నిర్వహిస్తున్నట్లు ఆ క్షేత్రాలక్రింద మొత్తం 41వేల హెక్టారుల మేర భూమివున్నట్లుఆయన తెలియచేశారు ఆ క్షేత్రాలలో ఉత్పత్తి 68 శాతం పెరిగిందని ఆయన చెప్పారు

1976-77 సంవత్సరంలో ఉత్పత్తి పెంపుదల 50 శాతం చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు

1975-76 సంవత్సరంలో సంబంధించిన ప్రాంతాన్ని చెప్పుకోదగినంతగా పెంచడమే గాక దిగుబడికూడా పెంచడంవలన ఉత్పత్తి ఎక్కువ పెరిగిందని డాక్టర్ సింగ్ చెప్పారు

ఉదాహరణకు పరిశీలించిన ప్రాంతం రెండు శాతం మాత్రమే ఎక్కువకాగా దిగుబడి పెరుగుదల 112 శాతం వరకు వుందని ఆయన చెప్పారు

విత్తనాలు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలోనే పెద్ద విత్తనాల ఉత్పత్తిదారుగా తమ సంస్థ తయారైందని ఆయన అన్నారు.

1976-77లో 1.5 కోట్ల రూపాయలు వ్యయం అయ్యే కొత్త పథకాలు రూపొందించినట్లు ఆయన తెలియచేశారు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
దీపావళి ప్రత్యేక సంచిక వెలువడింది
200 పేజీలు. వెల రూ 5/-
మీ కాపీకై త్వరపడండి!



శుభవార్త

మేము ఆల్ స్టీల్ బొంబాయి వారి

ఫీలు పర్నిచర్, ఇనుప బీరువాలు, కుర్చీలు, ఆఫీసు టేబుల్, రివాల్వింగ్ టిల్టింగ్ చైర్స్, స్టాకెడ్ ఏంగిల్స్, ఫైలింగ్ కేబినెట్స్, గ్రిల్‌గేట్, లాకర్స్, సేఫ్‌లకు పశ్చిమ గోదావరి జిల్లాకు హోల్‌సేల్ డీలర్‌గా నియమించబడినామని తెలియచేయుచుతకు సంతసించుచున్నాము.

అభినందనలతో
గాదె నారాయణరావు & కో., భీమవరం (ప॥ గో॥ జిల్లా)

మా సాకిన్స్
రత్నం ఏజన్సీస్ - భీమవరం * రత్నం ఏజన్సీస్ పాలకొల్లు
రత్నం ఏజన్సీస్ - రాజోలు * రత్నం ఏజన్సీస్ - తణుకు
} త్వరలో

శుభాంజలి

వర్ధమాన కవి సమ్రాట్ కీర్తిశేషులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారికి మా శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకొనుచున్నాము

ఇట్లు
ధారా సత్యనారాయణ,
" వెంకట రామ్మ,
విజయవాడ

నోటీసు

ఎమర్జన్సీ రిస్క్స్ ఇన్సూరెన్స్ హైదరాబాద్

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, ఎమర్జన్సీ రిస్క్స్ ఇన్సూరెన్స్, 10-3 311/7, హుమయూన్ నగర్, హైదరాబాద్-28 వారి కార్యాలయము 1-11-1976 తేదీ నుండి "ఫస్టు ఫ్లోరు, పృథ్వీ బిల్డింగ్స్, కెంపెగౌడ రోడ్, బెంగుళూరు-9" కు మార్చబడుతుంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ఇన్సూర్డ్ పార్టీలకు సంబంధించిన ఎమర్జన్సీ రిస్క్స్ ఇన్సూరెన్స్ యొక్క ఉత్తర ప్రత్యుత్తరాలు పైన పేర్కొన్న బెంగుళూరు అడ్రసుతో జరుపవలయును.

చీఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసరు

బెంగుళూరు } ఎమర్జన్సీ రిస్క్స్ ఇన్సూరెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్
ఫోను: 12300 } పృథ్వీ బిల్డింగ్స్ కెంపెగౌడ రోడ్ బెంగుళూరు-9



ఆగ్నేయ రైల్వే హెచ్చరిక నోటీసు

ఆగ్నేయ రైల్వే వాల్తేరు-కిరిందూల్ సెక్షనులో వేసవిలో హోవర్ హెడ్ లైన్లలో అధికమైన వోల్టేజిగల ఏ ఏ విద్యుత్ ప్రవహిస్తున్నది గావ ప్రజలకు ఇందు మూలముగా హెచ్చరించడమేమనగా.

.... లైన్లలో విద్యుత్ ఆకర్షణ వైరు మరియు పిటింగులకు దూరంగా ఎడంగా వుండవలెను.

.... అటువంటి వెడ్లు లేక పిట్టింగులను మనవారు కారణంగా ముట్టుకోవడం గాని లేక సంబంధములు పెట్టుట లేదా కమ్మీలు మొదలైన ఇతర పరికరాలతో గాని ముట్టుకొన్న యెడల తీవ్రమైన విద్యుదాఘాతమునకు లోనగుదురు

.... బాణకు రెండు వైపులా ఆకర్షణ వైరు వేయుటకుగాను అమర్చుటకు వంటి ఉక్కు సంబంధములు తగిలి, గాయపడే ప్రమాదములు వున్నవి గావ రైలు పెట్టెల నుండి తొంగి చూడరాదని లేక ఏ శరీరావయవము నైనను రైలువలికి బారజాపుటగాని చేయరాదు.

.... ఎలెక్ట్రిక్ పిటింగ్స్ మరియు వోవర్ హెడ్ ఎలెక్ట్రిక్ వైరుకు రెండు మీటర్ల లోపు సమీపించరాదు

.... వోవర్ హెడ్ మైన్ కు సన్నిహితంగా వచ్చుటగాని, సవరించుటగాని చేయరాదు.

.... పుట్ బోర్డుల మీద నడవడంగాని లేక కొనీల వైకస్సుపై ప్రయాణము చేయుటగాని ప్రాణాపాయకరమైన విషయము.

ఎత్తైనవి తీగలు తెగియున్న సందర్భము ఎదురైనప్పుడు ఆ విషయమును వెంటనే సమీప స్టేషను మాస్టరుకు తెలియపర్చవలసిందిగా ప్రజలను కోరడమైనది.

ఈ హెచ్చరికను భంగం చేయకుండా ఏటువంటి ప్రమాదమునకైనను లోనయినచో రైల్వే అడ్మినిస్ట్రేషన్ ఎంత మాత్రము బాధ్యత వహించదు.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
వాల్తేరు-కిరిందూల్ రైల్వే ఎలెక్ట్రిఫికేషన్,
వాల్తేరు

కనపడుటలేదు

యనమండ్ర వెంకట సూర్య పవన్‌కుమార్ (14సం॥)

నా పవను - నిన్న ఏమీ అనకు నీవు ఇంటికి రావలసింది

ఈ క్రింది అడ్రసుకు తెలియగలదు :-
(1) గట్టి రాధాకృష్ణమూర్తి, మారీసపేట, తెనాలి
(2) Y. సోమయాజులు, I. L. T. D. తందుకూరు.

నిర్యాణము

మా తండ్రి గారైన
శ్రీ నంబూరు లీలా కృష్ణమూర్తిగారు
(L. ELA.K. R NTI SIUDI - GUNTUR.) తి. 14 1 76

గురువారం. రాత్రి గం. 11 0' లకు మమ్ములను అశేష బంధు మిత్రులను దుఃఖ సాగరమున ముంచి స్వర్గస్థులైరి తి 25 10-76 సోమవారం రోజున ఆశీర్వచనము. వైకుంఠ సమారాధన.

ఇట్లు
నంబూరు సుకుమార్
నంబూరు సుశీలాదేవి (భార్య)
నంబూరు లీలాకుమారి (కోడలు)

గుంటూరు.
తి 18-10-76.

కుమార్తెలు :
1. కంటంపాటి కల్యాణిదేవి
2. గుమ్మడిలి వసుంధరాదేవి.
3 మేడూరి వెంకట సుమనాగమణి,

అల్లుళ్ళు :
1. కంటంపాటి ఉదయాద్రి.
2. గుమ్మడెల్లి విశ్వేశ్వరరావు
3 మేడూరి సత్యనారాయణ.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd, Vijayawada-10
Editor : Narla Venkateswara Rao
Resident Editor : Nandury Ramamohana Rao

ఉత్తమ నటుడు
అత్యుత్తమ నటన
ప్రదర్శించిన
ఉత్తమ చిత్రం!